



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబర్ 19, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


# పోడు భూముల సర్వే పేరుతో దగా.. దగా!

**రైతులను తప్పుదోవ పట్టిస్తున్న ఫారెస్ట్ అధికారులు**

**పొజిషన్ లో రైతులు లేరని అధికారులు నివేదిక**

నల్గొండ, వార్త మిర్రర్ : నారాయణపూర్ మండలంలోని పలు గ్రామాలకు ఆనుకొని విస్తరించి ఉన్న రాచకొండ అడవులలో గత మూడు నాలుగు తరాల నుండి ఎంతోమంది పేద రైతులు భూములు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వాల మాదిరిగాన ప్రస్తుత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా పోడు భూముల రైతులను మోసం చేస్తుంది. గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ఫారెస్ట్ అధికారులు రైతులను వారి భూములలో వ్యవసాయం చేసుకోకుండా వారిపై కేసులను నమోదు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తోంది. వారు వెళ్లేటువంటి దారులలో జెసిబిల సహాయం పెద్ద పెద్ద గుంతలు తీసి వారిని వెళ్లకుండా అడ్డుకుంటూ వారు సాగు చేసుకుంటున్నా భూములలో కొన్నిచోట్ల మొక్కలు నాటడం జరిగింది. మునుగోడు ఎలక్షన్ల కంటే ముందు పోడు భూములలో సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు కల్పిస్తామంటూ ప్రకటించిన సీఎం తదనుగుణంగా చర్యలు ప్రారంభించారని పోడు రైతులు సంతోషించారు. కానీ ప్రస్తుతం సర్వే పేరుతో ఫారెస్ట్ అధికారులను భూములు సర్వే చేయాలని పంపించి వాళ్లు ప్రస్తుతం పంట వేయటం లేదని అక్కడ మొక్కలు ఉన్నాయని వాళ్లు సాగు చేసుకోవడం లేదని చాలామంది రైతుల భూములలో పొజిషన్ లో లేరని చరవానిలలో నిక్షిప్తం చేస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. ఇట్టి చర్యల పైన పోడు రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వాళ్లే చెట్లు నాటి మమ్మల్ని వ్యవసాయం చేసుకోనివ్వకుండా చేసి మా భూములపై మమ్మల్ని వెళ్లకుండా



మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసి ఇప్పుడు సర్వే పేరుతో మేము తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను మాకు కాకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.





## అర్వింద్.. చెప్పుతో కొడతా

**వ్యక్తిగతంగా దూషిస్తే కొట్టి చంపుతం**

- ఎక్కడ పోటీ చేసినా వెంటాడి ఓడిస్తా
- రాజకీయాలు చేయండి.. దిగజారొద్దు
- ఖర్గేతో మాట్లాడాననడం అబద్ధం: కవిత
- పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కొట్టి చంపుతం
- ఎక్కడ పోటీ చేసినా వెంటాడి ఓడిస్తా: కవిత

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తనపై చేసిన విమర్శలపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్వింద్ నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చెప్పుతో కొడతానని హెచ్చరించారు. శుక్రవారం టీఆర్ఎసఎల్పీలో కవిత మీడియాతో మాట్లాడారు. "నా పుట్టుక, బ్రతుకు తెలంగాణనే. అర్వింద్.. నేను కాంగ్రెస్‌లో చేరుతున్నానని మరోసారి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా" అని హెచ్చరించారు. ప్రజాప్రతినిధిగా, ఒక పార్టీ నేతగా రాజకీయాలు చేయాలని, నీచమైన వ్యాఖ్యలు చేస్తూ దిగజారి ప్రవర్తించొద్దని హితవు పలికారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో హుందాగా వ్యవహరిస్తూ వస్తున్నానని, ప్రజా సమస్యలపై మాట్లాడటం తప్ప.. ఇంతవరకు ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు

- మిగతా 2వ పేజీలో

# ఎంపీ అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ శ్రేణుల దాడి

**తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి చొరబాటు.. కర్రలతో దాడి, ఫర్నీచర్, కిటికీలు ధ్వంసం**





- కవిత జోలికొస్తే వదిలేది లేదంటూ అరవింద్ తల్లి విజయలక్ష్మికి బెదిరింపు
- ఇంటి ఎదుట ధర్నా.. ఎంపీ దిష్టిబొమ్మ దహనం పోలీసుల అదుపులో 15 మంది
- అరవింద్, ఆయన తల్లి వేర్వేరుగా ఫిర్యాదుల.. 8 మందిపై నాన్ బెయిలబుల్ కేసులు
- దాడిపై డీజీపీని నివేదిక కోరిన గవర్నర్.. కేసీఆర్‌కు ఓటమి భయం.. అందుకే దాడులు
- కల్వకుంట్ల కుటుంబాన్ని చేర్చుకోం: కిషన్ రెడ్డి.. కేటీఆర్, కవిత సహా ఎవరొచ్చినా ఆహ్వానిస్తాం
- నిరాశతోనే దాడులు: కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి.. గడీల గూండాలకు భయపడం
- మా సహనాన్ని చేతగానితనం అనుకోవద్దు.. మేము బరిలోకి దిగితే తట్టుకోలేరు: సంజయ్
- నిరసన తెలపాలని బీజేపీ శ్రేణులకు పిలుపు.. కేసీఆర్‌కు బానిసలుగా పోలీసులు ?:లక్ష్మణ్

**బంజారాహిల్స్‌లోని ఎంపీ అరవింద్ నివాసానికి వెళ్లి కర్రలతో తలుపులు బద్దలు కొట్టి అక్రమంగా లోపలికి ప్రవేశించారు. ఫర్నీచర్‌ను, కిటికీలను ధ్వంసం చేశారు. అరవింద్ కుటుంబ సభ్యులను బెదిరించారు. ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మారాలంటూ తన బిడ్డ కవితను బీజేపీ వాళ్లు అడిగారని ఇటీవల జరిగిన టీఆర్ఎసఎల్పీ సమావేశంలో సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా విలేకరులతో మాట్లాడిన నిజామాబాద్ ఎంపీ అర్వింద్.. కవితను పార్టీలో చేర్చుకునేందుకు బీజేపీ సిద్ధంగా లేదని, కానీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ఆమె టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు.**

కేసీఆర్ కుటుంబ సభ్యులపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే, అరవింద్ వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, ఓయూ విద్యార్థి సంఘం నాయకుడు రాజారాం యాదవ్, ఖైరతాబాద్ నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకుడు మన్నె కవితా రెడ్డి తదితరులు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 ఎమ్మెల్యే కాలనీలోని అర్వింద్ నివాసానికి ద్విచక్ర వాహనాలపై చేరుకున్నారు. తొలుత 30 మంది వరకూ వచ్చి అరవింద్ నివాసం ఎదుట ధర్నా నిర్వహించారు. తర్వాత, వీరికి మరికొంత మంది తోడయ్యారు. క్షణాల్లో అరవింద్ నివాసం ప్రహరీని దాటారు. ప్రధాన ద్వారాలు మూసి ఉండడంతో కర్రలతో దాడులు చేశారు. పూల కుండీలతో తలుపులు పగులకొట్టుకొని లోపలికి వెళ్లారు. సుమారు 80 మంది టీఆర్ఎస్ కార్యకర్తలు విజిటర్స్ గది, హాల్, డైనింగ్, ఓ బెడ్‌రూంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి ఫర్నిచర్‌ను, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఇంట్లో అర్వింద్ తల్లి విజయలక్ష్మితోపాటు మరో ఇద్దరు ఉన్నారు. కవిత జోలికొస్తే వదిలేది లేదంటూ పూజ చేసుకుంటున్న విజయలక్ష్మిని బెదిరించారు. అక్కడే ఉన్న పోలీసులు టీఆర్ఎస్ శ్రేణులను అడ్డుకొని బయటకు పంపించారు. ప్రధాన గేటు వద్ద టీఆర్ఎస్ శ్రేణులు మరోసారి ధర్నా చేసి అర్వింద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పరిస్థితి చేజారుతుండటంతో టీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు. రాజారాం యాదవ్, మన్నె గోవర్ధన్ రెడ్డితోపాటు మరో 15 మందిని అదుపులోకి తీసుకొని బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు అర్వింద్ నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**దాడి చేస్తే భయపడాలా?: అర్వింద్ తల్లి విజయలక్ష్మి**

"నేను పూజ చేసుకుంటున్నాను. ఇంతలో టీఆర్ఎసకు చెందిన వారంతా లోపలికి ప్రవేశించారు. అక్కడున్న పనివాళ్లు అడ్డుకున్నా వినిపించుకోకుండా దౌర్జన్యం చేసి ఫర్నిచర్ ధ్వంసం

- మిగతా 2వ పేజీలో

## బీఎల్ సంతోష్‌కు సిట్ నోటీసు

**హైకోర్టులో దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌లో వెల్లడించిన బీజేపీ**

**21న హాజరు కావాల్సిందిగా కోరింది**

**సిట్ నోటీసులపై స్టే ఇవ్వాలి: పిటిషనర్**

**ప్రేమేందర్‌రెడ్డి మధ్యంతర పిటిషన్‌తో బయటపడ్డ సిట్ నోటీసు వ్యవహారం**



హైదరాబాద్, నవంబర్ 18 : ఎమ్మెల్యేలకు ఎర కేసులో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి శుక్రవారం హైకోర్టులో మధ్యంతర పిటిషన్ (ఇంటర్‌లొక్యూటరీ అప్లికేషన్–ఐఏ) దాఖలు చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీ లక్ష్మీజనార్దన సంతోష్ (బీఎల్ సంతోష్)కు సిట్ నోటీసు జారీ చేసిందని అందులో ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. కరీంనగర్‌కు చెందిన అడ్వొకేట్ శ్రీనివాస్‌కు కూడా సిట్ నోటీస్ ఇచ్చినట్టు ప్రేమేందర్‌రెడ్డి తన ఇంటరిమ్ పిటిషన్‌లో తెలిపారు. బీఎల్ సంతోష్‌కు, అడ్వొకేట్ శ్రీనివాస్‌కు సిట్ ఇచ్చిన నోటీస్ ప్రతులను పిటిషనర్ తన పిటిషన్‌కు జోడించారు. బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి సమర్పించిన ఈ మధ్యంతర పిటిషన్‌తో బీఎల్ సంతోష్‌కు నోటీసులు జారీ అయిన విషయం బయటపడింది. ఈ నెల 21వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు బంజారాహిల్స్‌లోని తమ కార్యాలయంలో హాజరుకావాల్సిందిగా బీఎల్ సంతోష్‌ను సిట్ తన నోటీసులో కోరినట్టు బీజేపీ నేత తన మధ్యంతర పిటిషన్‌లో పేర్కొన్నారు.

**మూడు వైన్ షాపులు...**

**300 బెల్ట్ షాపులు**

**సంస్థాన్ మండలంలో ఏరులై పారుతున్న మద్యం**

**అధికారుల కనుసన్నల్లో బెల్ట్ షాపులు**

**మామూళ్ల మత్తులో జోగుతున్న**

**పోలీసు, ఎక్సైజ్ పోలీసులు**

రేపటి సంచికలో...
పూర్తి కథనం

## ఫెడరేషన్ పాలకమండలిని నియమించాలి

**బీసీ రాజ్యాధికార సాధన సమితి నేత బద్దుల మురళీకృష్ణ యాదవ్**

వార్త మిర్రర్, యాదాద్రి : తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, వెనుక బడి ఉన్న కారణం చేత తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఫెడరేషన్ కార్పొరేషన్ లో పాలకవర్గాన్ని నియ మించాలని తెలంగాణ బిసి రాజ్యాధికార సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫెడరేషన్లకు నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాలను ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రం లో వెంటనే బీసీ బందు అమలు చేయాలని లేని పక్షములో బీసీ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యం లో నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సాధన సమితి జిల్లా, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.



# అర్వింద్.. చెప్పుతో కొడతా

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదన్నారు. సీఎం కేసీఆర్‌ను అనరాని మాటలు అనడమే కాకుండా తాను కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో మాట్లాడినట్లు ఎంపీ అర్వింద్ అబద్ధాలు చెబుతుండడం వల్లే ఇలా మాట్లాడాల్సి వస్తోందని పేర్కొన్నారు. అర్వింద్ భాష, మాట్లా డే విధానం చూస్తుంటే ఈ రాజకీయాలు అవసరమా.. అని బాధ కలుగుతోందన్నారు. మహిళలు రాజకీయంగా రాణించేందుకు ముందుకు రావాలన్న ఉద్దేశంతో మహిళా ప్రజాప్రతినిధిగా తాను ఇప్పటివరకు అందరి పట్ల గౌరవంగా మసలుకుంటున్నానని తెలిపారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఇటువంటి వ్యాఖ్యలు చూస్తే.. భవిష్యత్తు తరాల్లో మహిళలు రాజకీయాల్లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. "అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలతో నోటికొచ్చినట్లు మాట్లాడితే.. కొట్టి చంపుతం బిడ్డా.. అర్విద్ గుర్తుంచుకో" అని కవిత హెచ్చరించారు.

### ఎంపీగా అర్వింద్‌ది జీరో పెర్ఫార్మెన్స్

రానున్న ఎన్నికల్లో అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా.. తాను వెంటాడి వేటాడి ఓడిస్తానని కవిత ప్రకటించారు. తాను బాధతో మాట్లాడిన మాటలు తప్పుగా అనిపిస్తే తెలంగాణ ప్రజలు క్షమించాలని కోరారు. పార్లమెంట్‌లో ఎంపీగా అర్వింద్‌ది జీరో పెర్ఫార్మెన్స్ అని విమర్శించారు. ఎంపీగా పోటీ చేసిన సందర్భంలో ఆయన సమర్పించిన ఫేక్ సర్టిఫికెట్లపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీగా పనితీరు, ప్రవర్తన లేని అర్వింద్‌ను బురద లాంటి వ్యక్తిగా భావించి ఇంతకాలం ఆయన ఏం మాట్లాడినా స్పందించలేదని చెప్పా రు. పసుపు బోర్డు తెస్తానని నిజామాబాద్ ప్రజలకు బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన అర్వింద్‌పై ఫిర్యాదు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తన పుట్టుక, భవిష్యత్తు తెలంగాణే అని, తాను నమ్మే ఏకైక నాయకుడు కేసీఆర్‌తోనే తన రాజకీయ ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ వాసనలేని కాంగ్రెస్, బీజేపీ వంటి పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని, అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని కోరారు. బీఆర్ఎస్ ద్వారా కేసీఆర్ వెంట నడుస్తూ జాతీయ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటానన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కాంగ్రెస్ నేత ఖర్గేతో పరిచయాలు ఉన్నాయని, అంతే తప్ప.. కాంగ్రెసలో చేరే అంశం ఎప్పుడూ మాట్లాడలేదని తెలిపారు. అనుకోకుండా బీజేపీ ఎంపీగా ఎన్నికైన అర్వింద్ 186 మంది అభ్యర్థులను బరిలో దింపడమే కాకుండా.. కాంగ్రెసతో లోపాయికారీ ఒప్పందం వల్లే గత ఎన్నికల్లో గెలిచారని అన్నారు. కాంగ్రెస్ నేతలతో అర్వింద్ టచ్‌లో ఉండటం వెనుక ఆంతర్యమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

### జై మోదీ అంటే నై ఈడీ..

బీజేపీయేతర పార్టీల నేతలు జై మోదీ అంటే.. వారిపై నై ఈడీ అని, మోదీని ఎదిరిస్తే మాత్రం వారిపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని కవిత ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న విధానాలు, ఇతర పార్టీల నేతలపైకి దర్యాప్తు సంస్థలను దాడులకు పంపడం వంటి వాటిని ఎదుర్కోవాలంటే కేసీఆర్ నాయకత్వంలో జాతీయ రాజకీయాలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కవితను కూడా బీజేపీలో చేరాలని కోరారంటూ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ, "ఇతర పార్టీల్లోని ప్రాముఖ్యం ఉన్న నేతలను తమ పార్టీల్లో చేరమని కోరడం రాజకీయాల్లో సహజమే కదా" అని అన్నారు. తెలంగాణలో షిండే తరహా రాజకీయాలు పని చేయవని ఆమె అన్నారు.

# నేడే ఎమ్మెల్యేల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రోహిత్‌రెడ్డి.. ఇకపై తాను నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పల్లె పల్లెకు పైలట్ పేరిట నియోజకవర్గంలో పర్యటించి సమస్యలను గుర్తిస్తానని, సీఎం కేసీఆర్ సహకారంతో వాటిని పరిష్కరిస్తానని చెప్పారు. ఈసారి టికెట్ తనకే వస్తుందని, ఇందులో ఏమాత్రం సందేహం లేదని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు కోర్టు పరిధిలో ఉన్నందున దానిపై తానేమీ మాట్లాడలేనన్నారు. ఇక ప్రతి ఏడాదీ అయ్యప్ప మాల ధరించే రోహిత్‌రెడ్డి ఈసారి కూడా ఎప్పటిలాగే శనివారం అయ్యప్ప మాల ధరించనున్నారు.

### ఎమ్మెల్యేలు కనిపించడం లేదు..

తాండూరు, కొల్లాపూర్ ఎమ్మెల్యేలు కనిపించడం లేదంటూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కనిపించడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తాండూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే కనపడకపోయేసరికి.. ఆయనను గెలిపించిన నేతలు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ప్రగతి భవన్ నుంచి వెంటనే ఆయనకు విముక్తి కల్పించాలని కోరారు. మరోవైపు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కనిపించడం లేదంటూ టీపీసీసీ సభ్యుడు రంగినేని అభిలాషరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కొల్లాపూర్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేను నియోజకవర్గానికి తీసుకురావాలని ఫిర్యాదులో కోరినట్లు వారు తెలిపారు.

# ఈడీ కార్యాలయంలో ఎల్.రమణకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

పలువురు ప్రజాప్రతినిధులు, వారి బంధువులు, సన్నిహితులకు ఈడీ నోటీసులు జారీ చేసి విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ ఎల్.రమణకు నోటీసులు జారీచేయడంతో.. శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఆయన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. ఆ సమయంలో హుషారుగానే ఉన్న ఆయన.. విచారణ ప్రారంభమైన కొద్దిసేపటికే అస్వస్థతకు గురయ్యారు. ఒంట్లో నీరసంగా ఉన్నట్లు చెప్పడంతో అధికారులు ఆయనకు మంచినీరు తాగించి, సహాయకుడి వెంట రమణ కారులోనే హైదర్‌గూడలోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఎల్.రమణ తరచుగా వైద్య పరీక్షలు చేయించుకునే సోమాజిగూడ యశోద ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని నిర్ధారించారు. శనివారం ఆయన్ను ఆస్పత్రి నుంచి ఇంటికి పంపనున్నట్లు తెలిసింది.

కాగా, క్యాసినో కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ.. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వారి బంధువులు, సన్నిహితులు ఫెమా నిబంధనలకు విరుద్ధంగా క్యాసినోలో పెట్టేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించినట్లు పూర్తి ఆధారాలతో గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేసుతో సంబంధం ఉందని భావిస్తున్న ప్రతి ఒక్కరినీ విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు ఈడీ అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ప్రతి రోజూ ఇద్దర్ని బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి పిలిచి విచారించేలా ప్రణాళిక రూపొందించి ఆ మేరకు నోటీసలు జారీ చేస్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎల్.రమణ, మెదక్ డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి విచారణకు హాజరు కావాల్సి ఉండగా ఎల్. రమణ ఒక్కరే విచారణకు హాజరయ్యారు. మంత్రి తలసాని పీఏ హరీశ్ వచ్చే వారం ఈడీ విచారణకు రానున్నారు.

### ఇదెక్కడి గోల..

చీకోటి ప్రవీణ్ చాలా మంది రాజకీయ నాయకులను పలు కార్యక్రమాలకు ఆహ్వానించేవాడు. వాట్సాపలో, సోషల్ మీడియాలో వారితో టచ్‌లో ఉండేవాడు. అలా చీకోటితో పరిచయాలున్నవారంతా.. ఇప్పుడు 'చీకోటితో పరిచయం సమస్యలు తెచ్చిపెడుతోంది.. ఇదెక్కడి గోల' అంటూ చీకాకుకు గురవుతున్నారు. ఈడీ నుంచి తమకెక్కడ పిలుపు వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.

# ఎంపీ అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ శ్రేణుల దాడి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దాడి చేసినంత మాత్రానా భయడాలా?" అని అరవింద్ తల్లి విజయలక్ష్మి వ్యాఖ్యానించారు. రాజకీయా లన్నప్పుడు ప్రతిపక్షాలు విమర్శలు చేస్తాయని, నిజా నిజా లను ప్రజల్లో నిరూపించుకోవాలని, అంతే తప్ప, దాడికి పాల్పడడం సమజసం కాదని హితవు పలికారు. "నా భర్త డి.శ్రీనివాస్ పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఎన్నో ధర్నాలు, ఆందోళనలు జరిగాయి. నక్సలైట్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. అప్పుడే భయపడనిది ఇప్పుడు ఎందుకు భయపడతా" అని అన్నారు. దాడి జరిగినప్పుడు భయపడలేదని, ఇలా జరిగిందని అర్వింద్‌కు ఫోన్ కూడా చేయలేదని తెలిపారు.

### దాడి హేయమైన చర్య: కిషన్ రెడ్డి

అర్వింద్ ఇంటిపై అధికార పార్టీ గూండాల దాడి హేయమైన చర్య అని, గూండాయిజం, రౌడీయిజానికి టీఆర్ఎస్ పాల్పడుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సీఎం కేసీఆర్‌కు ఓడిపోతామనే అభద్రతా భావం పెరుగుతోందని, కుర్చీ వదలాల్సి వస్తుందనే భయం పట్టుకుందని, అందుకే రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రాన్ని నిజాం రాజ్యంగా మారుస్తున్నారని విమర్శించారు. "ముఖ్యమంత్రి కుమారుడు ప్రధాన మంత్రిని ఎన్నెన్నో మాటలు అన్నాడు. ప్రధాని ఏనాడూ వ్యక్తిగత దూషణలకు దిగలేదు. కవితను చేర్చుకునేందుకు బీజేపీ ఆఫర్ ఇచ్చిందని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. కానీ, అంతటి దౌర్భాగ్యం మా పార్టీకి పట్టలేదు. కల్వకుంట్ల కుటుంబాన్ని పార్టీలో చేర్చుకునే ఉద్దేశం అసలు అధిష్ఠానానికి లేదు" అని తెలిపారు. టీఆర్ఎస్ రౌడీయిజాన్ని పెంచి పోషిస్తోందని, టీఆర్ఎస్ ఎన్ని దాడులు చేసినా బీజేపీ బెదరదని బీజేపీ ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రా రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇంటిపై జరిగిన దాడికి సంబంధించి ఎంపీ అర్వింద్ తల్లి విజయలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశా రు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు సుమారు 50 మంది టీఆర్ఎసకు చెందిన గూండాలు కర్రలు, రాళ్లతో ఇంట్లోకి చొరబడి ఫర్నిచర్, పూజ గదిని పూర్తిగా ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో పనిచేసే సత్యవతి, సెక్యూరిటీ గార్డు రమణపై దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయని, ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి కోరారు. ఆమె తరపున అడ్వకేట్‌లు బంజారాహిల్స్ సీఐ నరేంద్రకు ఫిర్యాదు ప్రతిని అందజేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే, బీజేపీ నేతలు కూడా నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్‌ను కలుసుకుని అర్వింద్ ఇంటిపై దాడికి సంబంధించి ఫిర్యాదు చేశారు. అలాగే, తన ఇంటిపై జరిగిన దాడిలో ఎమ్మెల్సీ కవిత కుట్ర ఉందని, ఆమెపై కేసు నమోదు చేయాలంటూ ఎంపీ అర్వింద్ శుక్రవారం రాత్రి బంజారాహిల్స్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విలేకరుల సమావేశంలో కవిత.. నన్ను వెంటబడి తంతాం. కొట్టి కొట్టి సంపుతాం అని హెచ్చరించారనానరు. అదే సమయంలో టీఆర్ఎస్‌కు చెందిన 50మంది గూండాలు తమ ఇంట్లోకి చొరబడి ధ్వంసం చేశార న్నారు. ఈ దాడితో కవితకు నేరుగా సంబంధం ఉందని, ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని అందులో పేర్కొన్నారు.

### డీజీపీని నివేదిక కోరిన గవర్నర్

నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇంటిపై దాడి చేసి విధ్వంసం సృష్టించిన ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ డీజీపీ మహేందర్ రెడ్డిని కోరారు. ఎంపీ నివాసంపై దాడి చేయడం పట్ల గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, ఎంపీ నివాసంలో కుటుంబ సభ్యులను, పని మనిషిని బెదిరించడం, భయపెట్టడం ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అంశమన్నారు.

# 50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు తమ ఇంటిపై దాడి

## ఎంపీ అరవింద్ తల్లి విజయలక్ష్మి బంజారా హిల్స్ పోలీసులకు ఫిర్యాదు

వార్త మిర్రర్, హైదరాబాద్: నగరంలోని ఎమ్మెల్యే కాలనీలో ఉన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ నివాసంపై దాడి ఘటన రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. ఈ ఘటనపై అర్వింద్ తల్లి డి. విజయలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె తరపున పర్సనల్ అడ్వొకేట్లు, మేనేజర్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. "ఉదయం 11.30 గంటలకు 50 మంది తెరాస కార్యకర్తలు మా ఇంటిపై దాడి చేశారు. గేటు పగులగొట్టి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి తెరాస జెండా కర్రలతో, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇంట్లో పనిచేస్తున్న సత్యవతి, సెక్యూరిటీ గార్డు రమణ గాయపడ్డారు. బెంజ్ కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడికి పాల్పడిన 50 మంది తెరాస కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి" అని బంజారాహిల్స్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ మారతారని చెప్పడంతో పాటు మరికొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెరాస కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఘటన జరిగిన సమయంలో ఎంపీ అర్వింద్ హైదరాబాద్లో లేరు. నిజామాబాద్లో కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశంలో ఉన్నారు. హైదరాబాద్లో తెరాస కార్యకర్తల దాడి నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ ఇంటి వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.



# సాంకేతికతతో అడవుల సంరక్షణ

హైదరాబాద్ : సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అటవీ ప్రాంత అభివృద్ధికి, రైతులకు, దీనిపై ఆధారపడ్డ వర్గాలకు ఆర్థిక చేయూతను అందించేలా అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందని అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పారు. యూఎస్ఏఐడీ, కేంద్ర అటవీ, పర్యావరణశాఖల సంయుక్త భాగస్వామ్యంతో మూడేండ్లుగా మెదక్ ప్రాంత అటవీ అభివృద్ధి, సమాచార సేకరణ, నిర్వహణ, ప్రణాళిక, పర్యవేక్షణ సులభతరమైందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో డెసిషన్ సపోర్ట్ సిస్టం (డీఎస్ఎస్)–ఆగ్రోఫారెస్ట్రీ టూల్–షేరింగ్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ మేనేజ్‌మెంట్ ప్లానింగ్, వర్కింగ్‌ప్లాన్ మ్యానువల్‌ను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. మెదక్ అటవీ డివిజన్‌లో ఫారెస్ట్ ప్లస్ 2.0లో భాగంగా యూఎస్ఏఐడీ (అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ) అమలుచేస్తున్న వివిధ కార్యక్రమాల ప్రగతి, సాధించిన లక్ష్యాలపై సమావేశంలో చర్చించారు.

# ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

## ఎమ్మెల్సీ కవితకు, తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

### టీఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు దుర్గా మాధవి



వార్త మిర్రర్, హైదరాబాద్ : బిజెపి నిజాంబాద్ ఎంపీ డి అరవింద్ కుమార్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు సీనియర్ టిఆర్ఎస్ నాయకురాలు, మేడ్చల్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు మన్య బోయిన దుర్గా మాధవి యాదవ్ అన్నారు .ఎమ్మెల్సీ కవిత అక్క మీద చేసిన వ్యాఖ్యలను,తెలంగాణ సమాజము తెలంగాణ మహిళా లోకాన్ని కించపరిచే విధంగా ఉందని అన్నారు. ఎంపీ అరవింద్ వెంటనే కవిత కు, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని దుర్గా మాధవి డిమాండ్ చేశారు.

# గొడ్డలి పోడు

పోడు భూముల సర్వే నాగర్‌కర్నూల్ జిల్లాలోని రెండు గ్రామాల మధ్య అగ్గి రాజేసింది. భూమిపై హక్కు మాదంటే మాదంటూ వాగ్వాదానికి దిగి ఆపై ఘర్షణ పడ్డారు. వ్యవసాయ పనిముట్లు, కర్రలు, కారంపొడితో కొట్టుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు.. జిల్లాలోని కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామానికి చెందిన కొందరు రైతులు మల్లబసవపురం శివారులోని సర్వే నెంబరు 36లో 120 ఎకరాలను దాదాపు 87 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆ భూమిలో 52 ఎకరాలు సాగులో ఉండగా హక్కు పత్రాల కోసం అటవీ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సర్వే చేసేందుకు వస్తున్న అటవీశాఖ సిబ్బందిని నార్లపూర్‌కు చెందిన కొందరు రైతులు, యువకులు పది రోజులుగా అడ్డుకుంటున్నారు. ఆ భూమి తమ గ్రామ పరిధిలో ఉందని కుడికిళ్ల రైతులకు సంబంధం లేదని, తమకే హక్కు పత్రాలివ్వాలని నార్లపూర్ వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్, డీఎఫవో ఆదేశాల మేరకు మల్లబసవపురం శివారులోని పోడు భూముల సర్వేకు ఆరుగురు ఫారెస్టు బీట్ అధికారులు వచ్చారు. కుడికిళ్ల రైతులు కూడా అక్కడికి చేరుకున్నారు. విషయం తెలిసి అక్కడికి వచ్చిన నార్లపూర్ రైతులు సర్వేను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. నార్లపూర్‌కు చెందిన రైతులు కొడవళ్లు, గొడ్డళ్లు, కర్రలు, కారంపొడి, రాళ్లతో తమపై దాడి చేశారని కుడికిళ్ల రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘర్షణలో గాయపడిన ఐదుగురిని కొల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# విజయ విక్రమ్

**ఇస్రో తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం విజయవంతం**

**మూడు పేలోడ్లతో నింగిలోకి ఎగిరిన విక్రమ్-ఎస్**

**నిర్ణీత కక్ష్యలోకి చేర్చి.. సురక్షితంగా సముద్రంలోకి**

**ఐదు నిమిషాల వ్యవధిలోనే పూర్తయిన ప్రయోగం**

**చరిత్రాత్మక క్షణం ప్రైవేటు రాకెట్ విక్రమ్–ఎస్ నింగిలోకి ఎగిరిన ఈ క్షణం దేశానికి చరిత్రాత్మకం. భారత ప్రైవేటు అంతరిక్ష పరిశ్రమ ప్రయాణంలో మైలురాయి. ఇన్–స్పేస్, ఇస్రోకు అభినందనలు.**

**– ప్రధాని మోదీ ట్వీట్**

ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశంలోనే తొలి ప్రైవేటు రాకెట్ విక్రమ్–ఎసను విజయవంతంగా ప్రయోగించి నూతన అధ్యాయాన్ని లిఖించింది. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన ఈ బుల్లి రాకెట్ ప్రయోగానికి ఏపీలోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) వేదికైంది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు షార్‌లోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి దేశీయ తొలి ప్రైవేట్ రాకెట్ విక్రమ్–ఎస్ నింగిలోకి దూసుకెళ్లింది. రాకెట్ 81.5 కిలోమీటర్ల ఎత్తుకు ప్రయాణించి మూడు పేలోడ్లను విజయవంతంగా విడిచిపెట్టింది. అనంతరం నిర్దేశిత లక్ష్యం మేరకు షార్‌కు 115.8 కిలోమీటర్ల దూరంలో బంగాళఖాతంలో సురక్షితంగా పడిపోయింది. 5 నిమిషాల వ్యవధిలోనే ప్రయోగం పూర్తవడంతో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, కేంద్రమంత్రి జితేందర్‌సింగ్, స్కైరూట్ ఏరోస్పేస్ ప్రతినిధులు సంతోషం వ్యక్తంచేశారు. 'మిషన్ ప్రారంభ్' విక్రమ్–ఎస్ రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ప్రకటించారు. కాగా, ఇస్రో ఒక ప్రైవేటు సంస్థ తయారు చేసిన రాకెట్‌ను ప్రయోగించడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో అమెరికా,



రష్యా, జపాన్, ఫ్రాన్స్ (యూరోపియన్ యూనియన్), చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా భారత్ చరిత్రకెక్కింది. ప్రయోగానంతరం ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇస్రో ఎవరికీ పోటీకాదని.. ఎవరితోనూ పోటీపడదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో మరిన్ని ప్రయోగాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం దేశానికి గర్వకారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం, ఇస్రో సహకారంతో అనేక ప్రైవేట్ సెక్టార్లు ఇస్రోలో భాగస్వాములయ్యాయన్నారు. కార్యక్రమంలో షార్ డైరెక్టర్ రాజరాజన్, ఇన్–స్పేస చైర్మన్ పవన్ గోయంకా, ఇన్–స్పేస డైరెక్టర్ రాజీవ్ జ్యోతి, స్కైరూట్ ఏరోస్పేస్ ప్రతినిధులు పవన్‌కుమార్, నాగభరత్ పాల్గొన్నారు.

### విక్రమ్–ఎస్ రూపకల్పనలో తెలుగు తేజాలు

అంతరిక్షంలోకి తొలి ప్రైవేట్ రాకెట్‌ను పంపడంలో ఇద్దరు తెలుగు తేజాలు కీలక పాత్ర పోషించారు. ఈ రాకెట్‌ను రూపొందించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థకు మచిలీపట్నానికి చెందిన పవన్‌కుమార్ చందన సీఈవోగా, ఒంగోలుకు చెందిన నాగభరత్ సీవోవోగా ఉన్నారు. కంపెనీ సిబ్బంది సహకారంతో రెండేళ్ల పాటు శ్రమించి విక్రమ్–ఎసకు రూపకల్పన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సహకారంతోనే ఈ రాకెట్‌ను తయారు చేసినట్లు నాగభరత్ తెలిపారు. భవిష్యత్తులో భూమికి 500 కి.మీ. దూరం ఎత్తు కక్ష్యలోకి తక్కువ ఖర్చుతో ఉపగ్రహాలను పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాగభరత్ చెప్పారు. కాగా.. "భారత దేశపు మొట్టమొదటి ప్రైవేటు రాకెట్‌ను ప్రయోగించి ఈ రోజు మేం చరిత్ర సృష్టించాం. ఇది సరికొత్త భారత్‌కు చిహ్నం. అలాగే గొప్ప భవిష్యత్తుకు ప్రారంభం" అని పవన్‌కుమార్ చందన అన్నారు.

### విక్రమ్–ఎస్ విశేషాలు

**రాకెట్ పొడవు 6 మీటర్లు. బరువు 545 కిలోలు.**

నాలుగేళ్ల క్రితం హైదరాబాద్‌లో స్టార్టప్ కంపెనీగా మొదలైన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ దీన్ని తయారు చేసింది. సింగిల్ స్టేజి సబ్–ఆర్బిటల్ లాంచ్ వెహికల్ కావడం విక్రమ్–ఎస్ ప్రత్యేకత. 200 మంది ఇంజనీర్ల బృందం ఈ రాకెట్‌ను రికార్డు స్థాయిలో రెండేళ్ల వ్యవధిలోనే అభివృద్ధి చేసింది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాబాయికి నివాళిగా ఈ రాకెట్‌కు 'విక్రమ్–ఎస్' అని పేరుపెట్టారు. ప్రైవేటులో ఇదే తొలి మిషన్ కాబట్టి ప్రారంభ్ మిషన్‌గా దీన్ని పిలుస్తున్నారు. ఇస్రో, ఇన్–స్పేస్ మద్దతుతో స్కైరూట్ ఏరోస్పేస్ ఈ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఎన్–స్పేస్ టెక్ ఇండియా (ఆంధ్రప్రదేశ్), స్పేస్ కిడ్స్ (చెన్నై), బజూమ్‌క్యూ స్పేస్ రిసెర్చ్ ల్యాబ్ (ఆర్మేనియా)కు చెందిన మూడు పేలోడ్లను ఈ రాకెట్ నిర్ణీత కక్ష్యలోకి చేరవేసింది.

వార్త మిర్రర్





## మాతృసాత్ ఆలయ అభివృద్ధికీ కృషి
### టి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పల్లె చెల్క తాండ లో మతృసాత్ ఆలయ అభివృద్ధి కీ తనవంతు కృషి చేస్తానని తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కడ్తాల్ జడ్పీటీసీ దశరత్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ లతో కలిసి గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లో వచ్చాక ఆలయాల అభివృద్ధి కీ పూర్వ వైభవం తీసుకోచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయన్ని కోట్ల రూపాయలతో అద్భుత క్షేత్రంగా తీర్చిదిలినట్లు తెలిపారు గ్రామాల్లో పురాతన ఆలయాలు చేసుకోవడం అభినందనీయమని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు లోకేష్ నాయక్,లాలికోట నర్సింహా, సుమన్ నాయక్, దీప్లా, శ్రీను,మధు, అంజి.నాయక్,వినోద్,వెంకటయ్య,కళ్యాణ్ నాయక్,జంగయ్య, లక్ష్మయ్య, ఉన్నారు




## కుల వృత్తులను గౌరవించి నాయి బ్రాహ్మణులను కాపాడాలి
### టిపిసిసి ప్రతినిధి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ గౌరవ పాదయాత్రలో పాల్గొన్న టిపిసిసి ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్తుల న్యాయమైన డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు, కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని, ఈ పోరాటం చేస్తున్న నాయి బ్రాహ్మణ సోదరులకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు, అదే విధంగా ఈ విషయాన్నీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి,ఇతర కులస్థులు ఎవరూ కుడా సేలూన్లు ఏర్పాటు చేయకుండా గవర్నమెంట్ ఆర్డర్ ( జీఓ ) కొరకు ఒక ప్రత్యేక లేఖను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర.మహిళా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి ఆర్.లక్ష్మి,నాయి బ్రాహ్మణ సోదరులు రేనయ్య నాయి, పరమేష్ నాయి, శ్రీనివాస్ నాయి, యాదగిరి నాయి, బాలేశ్వర్ నాయి, నరసింహ నాయి, మహేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.



## కానుకుంట పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి 1,00,000 రూపాయలు విరాళం అందజేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్

కానుకుంట, వార్త మిర్రర్ నవంబర్ 18 : గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి 1,00,000 రూపాయలు విరాళం అందజేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు ,ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ శ్రీనివాస్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వీరారెడ్డి, సర్పంచ్ నీలమ్మ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్ట నాగులు, ఉపాధ్యాక్షుడు తలారి సురేష్, పిట్ల రాజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నల్తూర్ ఉప సర్పంచ్ రమేష్ కుటుంబ సభ్యులని పరామర్శించి పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్

నల్తూర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : నల్తూర్ గ్రామ ఉప సర్పంచ్ రమేష్ తండ్రి జంగయ్య స్వర్గస్తులైనందున వారి కుటుంబ సభ్యులని పరామర్శించి సంతాపం తెలిపిన పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ జనాభాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఇంటి పైకప్పు కూలడంతో తక్షణమే రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేత

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో నివాసముంటున్న అంజమ్మ ఇంటి పైకప్పు నిన్న మధ్యాహ్నం ప్రమాదవశాత్తు కూలింది, అదే సమయంలో నిద్రిస్తున్న చిన్నారికి తృటిలో ప్రమాదం తప్పింది, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ శుక్రవారం అక్కడికి వెళ్లి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. మానవతాదృక్పథంతో స్పందించి తక్షణమే రూ. 50 వేలు ఆర్థికసాయాన్ని అంజమ్మకు అందజేశారు, త్వరలోనే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంజమ్మ కుటుంబ సభ్యులు, భగత్ సింగ్ నగర్ వాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తంగ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ భగత్ సింగ్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ సామ్రాట్, నాయకులు, ఉప్పలయ్య, లక్ష్మణ్,



ప్రభాకర్, అశోక్, జిల్లా వెంకటేష్, పంగ రాజు, వరద రాజు, సుభాష్, చందు, శ్రీధర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బస్వ రాజు, మూర్తి, బీసు వెంకటేష్ గౌడ్, రమేష్, రాము, జాంగిర్, బాబు రావ్, నరేష్, రాఘవేంద్ర, అభిలాష్, మహిళా నాయకురాలు లక్ష్మమ్మ, నర్సమ్మ, సుబ్బమ్మ, ప్రమీల, వసంత, మేఘమాల, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అకౌంట్లలోకి నేరుగా సెంట్రల్ ఫండ్స్
### రాష్ట్ర సర్కార్ నిధుల మళ్లింపునకు చెక్ పెట్టిన కేంద్రం
### బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : గ్రామ పంచాయతీలు, మండల పరిషత్,జిల్లా పరిషత్ బ్యాంకు అకౌంట్లలో 15 వ ఫైనాన్స్ కమిషన్ నిధులను కేంద్ర ప్రభుత్వం నేరుగా జమ చేసింది. స్థానిక సంస్థలు కొత్తగా తీసిన ఎస్బీఐ అకౌంట్లకు మార్చి నెలకు సంబంధించిన నిధులను ట్రయల్ రన్ గా బుధవారం ట్రాన్స్‌ఫర్ చేసింది. ఇక మీదట రాష్ట్ర ప్రభు త్వంతో సంబంధం లేకుండానే ఈ నిధులు పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల ఖాతాల్లో జమ కాను న్నాయి. రాష్ట్ర సర్కార్ నిధుల మళ్లింపునకు చెక్ పెట్టింది కేంద్రం పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు రిలీజ్ చేస్తున్నప్పటికీ.. ఆ నిధులను రాష్ట్ర సర్కార్ ఇతర అవసరాలకు మళ్లిస్తోందన్న. ఆరోపణలున్నాయి. అన్నారు. రాష్ట్ర సర్కార్ పెత్తనానికి కత్తెర వేసేందుకే కేంద్రం ఇలా జీపీల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా అన్ని జీపీల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల పేరిట జాయింట్ అకౌంట్లను జులై నెలలోనే ఓపెన్ చేయించింది. డిజిటల్ కీ కోసం సర్పంచ్, ఉప సర్పంచ్ ల బయోమెట్రిక్ సైతం డీపీవోలు తీసుకున్నారు.ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ ద్వారా అకౌంట్ల నిర్వహణ కొనసాగుతుండగా, ఇక మీదట పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం (పీఎఫ్ఎంఎస్) ద్వారా కొనసాగనుంది. దీంతో అకౌంట్ల ఫ్రీజింగ్ సమస్య కూడా తలెత్తే చాన్స్ లేదని తెలిసింది. కేంద్రం తెచ్చిన కొత్త విధానంతో గ్రామాల్లో చేసిన పనులకు వెంటనే బిల్లులు పొందే అవకాశం ఉంది.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా నిరాశ్రయులైన నిరుపేదలకు బాసటగా నిలిచిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ ఇందిరా నగర్ బస్తీలో రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు పొట్ట కూటి కోసం వచ్చి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు, అయితే గురువారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా 8 గుడిసెలు కాలిపోయాయి. మంటల్లో వారి నిత్యావసరాలు, సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. నిజాంపేట్ మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్ల ద్వారా విషయం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నిరాశ్రయులైన పేదలందరికి ఆర్థిక సహాయం అందజేసి బాసటగా నిలిచారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, చిట్ల



దివాకర్, కో ఆప్షన్ సభ్యులు సలీం, సీనియర్ నాయకులు రవికాంత్, జగన్, దూసకంటి వెంకటేష్, సందీప్, సురేష్, హరియా నాయక్, పరమేష్, రామ్మోహన్ రెడ్డి, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
### బిజెపికి కాంగ్రెస్ కి గండి
### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది టిఆర్ఎస్ పార్టీలోకి చేరిక



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తర్వాత ఎమ్మెల్యే కార్యాలయంలో కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీల 50 మంది నాయకులు కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో చంద్రశేఖర్ ఆజాద్ డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. ఎంపీ రాములు. సంబంధిత మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కేపి వివేకానంద్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీల్లో రూ.15.95 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవాలు మరియు శంఖుస్థాపనలు చేశారు. మొదటగా శ్రీరామ్ నగర్ లో రూ.10.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం శ్రీరామ్ నగర్ కాలనీలో రూ.42.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ లో రూ.49.00 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. చంద్రగిరి నగర్ లో రూ.1.20 కోట్లతో నూతనంగా చేపడుతున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. హెచ్ఏఎల్ కాలనీ ఈస్ట్ లో రూ.48.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. శ్రీ వెన్ ఎంక్లేవ్ లో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కును ప్రారంభించారు. చిత్తారమ్మ ఆలయం వద్ద రూ.1.10 కోట్లతో నూతనంగా నిర్మించిన రిటైనింగ్ వాల్ ను ప్రారంభించారు. రూ.6 కోట్లతో హెచ్ పీ గ్యాస్ గోదాం నుండి బంధం చెరువు వరకు వర్షపు నీటినాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గాజుల రామారంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ షటిల్ కోర్ట్ పనులకు శంకుస్థాపన చేశారు. లాల్ సాబ్ గూడ గ్రామం నుండి బాచుపల్లి రోడ్డు వరకు రూ.1.98 కోట్లతో నూతనంగా చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. లాల్ సాబ్ గూడలో రూ.89 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. కట్ట మైసమ్మ బస్తీలో రూ.49.50 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించారు. రూ.89 లక్షలతో ఆర్కె లేఅవుట్ మరియు విష్ణుప్రియ ఎంక్లేవ్ లలో నూతనంగా చేపడుతున్న అంతర్గత



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొత్తగా వెలసిన బస్తీలు, కాలనీల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. కోట్ల నిధులు వెచ్చించి అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధినాయకత్వంలో.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో నెంబర్ గా నిలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రూపాదేవి, సీనియర్ నాయకులు రషీద్ బైగ్, ఇంద్రసేన గుప్త, కస్తూరి బాల్ రాజ్, పెద్దబాల్ అంజన్ గౌడ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, హుస్సేన్, ఆబిద్, సింగారం మల్లేష్, మసూద్, ఇబ్రహీం, చందు ముదిరాజ్, దిలీప్, ఇమ్రాన్ బైగ్, హమీద్, సమ్మయ్య, తారా సింగ్, మూసాఖాన్, చెట్ల వెంకటేష్, నర్సింహా, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, సుజాత, ఫర్జానా బేగం మరియు వివిధ బస్తీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## 18 కలశాల మహాపడి పూజలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పరిధిలోని పద్మా నగర్ పేస్ 2 రింగ్ రోడ్డు వద్ద బ్రహ్మ శ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిచే నిర్వహించన శ్రీ స్వామి అయ్యప్ప 18 కళాశాల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.



## రజిత సరస్వతి కి షూ టీషర్ట్ మెట్రియల్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి: ఎస్ ఐ సుందరయ్య

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటి లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు (రజిత,సరస్వతి) కి మనోధైర్యం నింపడం కోసం ఎస్ ఐ మరియు కానిస్టేబుల్ ప్రిలిమినరీ క్వాలిఫై అయినటువంటి విద్యార్థినులకు షూ మరియు ట్రాక్స్ ఆమనగల్ ఎస్ఐ సుందరయ్య చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు.రమేష్ గౌడ్, సంతోష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ యూనియన్ భవన నిర్మాణం
### ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో చంద్రశేఖర్ ఆజాద్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణ పనులకి భూమి పూజ చేసిన నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మరియు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ,సర్పంచ్ పద్మ అంజి యాదవ్,పి ఏ సి ఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి,మండల నాయకులు,పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ఎంపి అరవింద్ నోరు అదుపులో పెట్టుకో
### గ్రంథాలయ సంస్థ చైర్మన్.. కప్పాటి పాండురంగా రెడ్డి



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం, వార్త మిర్రర్ : కేసిఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన లేక కుట్ర, కుతంత్రాలతో కేసిఆర్ గారి కుటుంబం మీద బురద జల్లాలని ప్రయత్నించి విఫలమై బిజెపి నాయకులు మునుగోడు ఓటమి తో దిక్కుతోచని ప్రస్తుత పరిస్థితులలో సభ్యత మరిచి సంస్కారం లేకుండా ఎంపి అరవింద్ మాట్లాడం కుసంస్కారానికి నిదర్శనం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగా రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాట్లా డుతూ గత కొంత కాలంగా నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ నిజామాబాద్ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజా వ్యతిరేకతను ఎలా ఎదుర్కొవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితులలో జాగృతి అధ్యక్షురాలు శాసనమండలి సభ్యురాలు కవిత టార్గెట్ చేస్తూ సభ్యత సంస్కారం లేకుండా అరవింద్ మాట్లాడం అతని అహంకారానికి నిదర్శనం అని అరవింద్ కాని బిజేపి నాయకులు గాని ఇకపై కెసిఆర్ కుటుంబం పైన కవితా పైన సంస్కారం లేకుండా తప్పుడు మాటలు తప్పుడు ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్చి వస్తుంది అని తెలంగాణ ప్రజల ఆగ్రహాన్ని చవిచూస్తారని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి 41 మంది లబ్ధిదారులు హాజరుకండి
### తాజ్పూర్ తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలానికి చెందిన 41 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు భువనగిరి ఎమ్మెల్యే పైన శేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి రావలసిందిగా విన్నపం ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి భువనగిరి జిల్లా అధికారులు జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు



## ఆర్థిక సహాయం అందజేసిన శేపూరి రవీందర్

నకిరేకల్ వార్త మిర్రర్: కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోఆర్థిక సహాయం అందించిన బిజెపి నాయకులు జానయ్య కుటుంబానికి 10000 రూపాయలు రాష్ట్ర నాయకులు చేపూరు రవీందర్ అందజేసి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత జిల్లా సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షుడు చెరుకు రోశయ్య జిల్లా కార్యక్రమాల ఎస్సీ మోర్చా సెల్ ఇన్చార్జి జానయ్య మరియు కేతేపల్లి మండల అధ్యక్షులు రాచకొండ గోపి , ప్రధాన కార్యదర్శి వెంకట్ , కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి , యువ మోర్చా మండల అధ్యక్షుడు జటంగి సైదులు , మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి , యువ మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ , యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ , చెరుకుపల్లి గ్రామ భూత అధ్యక్షులు మల్లబోయిన శంకర్ , తదితరులు పాల్గొనడం జరిగింది



## దివ్యాంగుడికి ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని దివ్యాంగుడు అబ్దుల్ ఖాదర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తమ వంతు సహాయంగా దివ్యాంగుడి తల్లి జాఫర్ బీ కు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాలనీ వాసులు అబ్దుల్ ఖాదర్,ఉస్మాన్,ఆసిఫ్, ఇమామ్, రఫీ,కిరణ్ నాయక్, రషీద్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్, హసన్, షఫీ పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన మైసమ్మనగర్ బ్లాక్ -బీ సంక్షేమ సంఘం సభ్యులు

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 18 : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మనగర్ బ్లాక్ -బీ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని శ్రీశైలం గౌడ్ ని కోరి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు, ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి ఆంజనేయులు, రవీందర్, కోశాధికారి సంతోష్, సభ్యులు బస్వప్ప, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, వెంకటరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ సచివాలయం

### టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బారిన అమరుల త్యాగ ఫలితం దేశానికి ఆదర్శంగా ప్రగతి పదములు దూసుకుపోతున్న తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మరింత పెంపొందిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మన సచివాలయం రూపుదించుకుంటుంది అని అన్నారు నూతనంగా నిర్మితమవుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం గా నామకరణం కేసీఆర్ గొప్పతనం అని అన్నారు

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బోయ రాము మాదిగ



చౌటుప్పల్ వార్త మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా సర్వసభ్య సమావేశంలో పంతంగి గ్రామానికి చెందిన బోయ రాము మాదిగ ను జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు,ఈ సందర్భంగా బోయ రాము మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో తన వంతు పాత్ర నిర్వహిస్తానన్నారు,తన ఎన్నికకు సహకరించిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బొడ్డు కృష్ణయ్య మాదిగ,చాట్ల స్వామి మాదిగ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# హస్తినాపురం డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో దాదాపు 3,05,00,000 మూడు కోట్ల అయిదు లక్షల రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. దానిలో భాగంగా .శ్రీ రమణ కాలనీ ఫేస్-2లో 21.80 లక్షల సి.సి.రోడ్డు. శ్రీ రమణ కాలనీలో 21.50 లక్షల యూ.జీ.డి.లైన్స్ అగ్రికల్చర్ కాలనీ నందు 20.00 లక్షల యూ.జీ.డి.లైన్స్.తుల్జా భవాని నగర్ లో ఆర్చి,కృష్ణానగర్ కాలనీలో 40 లక్షల కాంపౌండ్ వాల్. సాయి తిరుమల ఎంక్లేవ్ లో 29.40 లక్షల సి.సి. రోడ్డు..ద్వారకా తిరుమల నగర్ లో 30.70 లక్షల సి.సి.రోడ్ గోకుల్ ఎంక్లేవ్ లో 36 లక్షల కమ్యూనిటీహాల్ బ్యాలెన్స్ వర్క్. హుడా భారతిలో 28 లక్షల పార్క్ కాంపౌండ్ వాల్..శివగంగ హిల్స్ కాలనీలో 20 లక్షల సి.సి.రోడ్..సప్తగిరి హిల్స్ కాలనీలో 29 లక్షల రూపాయల వ్యయంతో యూ.జీ.డి.లైన్స్..జయ కృష్ణ ఎంక్లేవ్ లో 30.70 లక్షల కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ వర్క్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ సీనియర్ తెరాస నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ హస్తినపురం డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షుడు సత్యంచారి మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ బాలం ఈశ్వర్ చంద్రశేఖర్ రెడ్డి రఘుమరెడ్డి శివారెడ్డి అనిత భీమ్ నాయక్ అమల గోపీసింగ్ నాగిరెడ్డి,జనార్దన్ సాయియాదవ్ చిరంజీవి నరేష్ జీ.హెచ్.ఎం.సీ. డి.ఈ. కనకయ్య,ఏ.ఈ.హేము నాయక్ మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్త్రీలపై, మాయావతిపై గరికపాటి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

### బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి



నకిరేకల్ వార్త మిర్రర్: బీఎస్పీ అధినేత్రి మాయావతిపై మరియు మహిళలపై గరికపాటి నరసింహారావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ఆధ్వర్యంలో నకిరేకల్, కేతేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రవచనాలు చెప్పుకుంటూ బతుకును కొనసాగించే గరికపాటి మహిళలను కించపరిచేలా ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం సరికాదన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు, రేపిస్టులకు గరికపాటి వ్యాఖ్యలు ప్రేరేపితంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆడవారు వేసుకునే దుస్తులపై కాకుండా ముందు ఆలోచన విధానాన్ని వికృత ఆలోచనలు మార్చుకోవాలని సూచించారు. అట్టడుగు స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన బీఎస్పీ అధినేత్రి మాయావతితో పాటు మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గరికపాటి ఇంటిని ముట్టడిస్తామని, ఎక్కడా కనపడినా ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ కన్వీనర్ మర్రి శోభ,నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,మండల కన్వీనర్ చెట్టుపల్లి శంకర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి ముత్యాల రమేష్,మహిళ నాయకురాలు గద్దపాటి రమణ, ఎండ్లూరి సబిత,గద్దపాటి అఖిల,యాదమ్మ,సరిత నాయకులు మేడి కృష్ణ,చెట్టుపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కుక్కల కోతుల పందులు బెడదను నివారించాలని మరియు గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల దాడిలో ఇప్పటికే రెండు దూడలు మరణించాయి చిన్నారులను గ్రామ ప్రజలను కూడా అనేకసార్లు గాయపరిచాయన్నారు అదేవిధంగా గ్రామంలో పెండింగ్లో ఉన్న డ్రైనేజీ సమస్యలను రాచకాల్వ లో మురుగు నీరు లేకుండా చూడాలన్నారు ప్రధాన వీధుల్లో వీధిలైట్లు లేక చీకట్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు కావున గ్రామ సర్పంచ్ తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్ నాయకులు ఆరూరి షంబయా దేశ బోయిన నరసింహ గడ్డం సత్తిరెడ్డి ఎల్లంల బసవయ్య సురకంటి బుచ్చిరెడ్డి సుర్కంటి రాంరెడ్డి గడ్డం నర్సిరెడ్డి గోలి సాయికిరణ్ ఆరూరి నరసింహ దండు పవన్ అంతటి ఆది ప్రకాష్ గుర్రం అరుణ్ గోలి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## శ్రీను బస్తిలో సమస్యలపై పాదయాత్ర చేసిన సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి



సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాదయాత్ర లో బాగంగా శుక్రవారం శ్రీను బస్తి లో మిగిలి ఉన్న సమస్యలపై బస్తీల్లోని ప్రతి గల్లీ తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారులకు ఆదేశాలు, సూచనల చేశారు, మరియు చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు,త్వరలోనే జరగబోయే పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు, ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీను బస్తీలో కార్పొరేటర్ సహకారంతో ఒక నూతన స్పోర్ట్స్ భవనాన్ని నిర్మించుకున్నము, సిసి రోడ్డులు, యుజిడి లైన్ లు, మంచినీటి పైప్ లైన్ లను వేయించుకున్నాము అని సురేష్ రెడ్డి అన్నారు, పాదయాత్ర లో శ్రీను బస్తీ, నాయకులు, మహిళా నాయకురాలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'రైతు సంఘం జిల్లా ద్వితీయ మహాసభలన జయప్రదం చేయండి'

### "రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి' మహాసభల కరపత్రం ఆవిష్కరణ'



చౌటుప్పల్ వార్త మిర్రర్: నవంబర్ 22న చౌటుప్పల్ పట్టణంలో జరిగె రైతు సంఘం యాదాద్రిభువనగిరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్ లో నాయకులతో కలసి రైతు సంఘం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ రైతుల పట్ల పాలకుల చిన్న చూపుతో దేశ ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. రాఫెల్ కుంబకోనాన్ని తలదన్నే వ్యవసాయ కుంభకోణం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. నూతన వ్యవసాయ చట్టాలతో వందలాది మంది రైతుల ప్రాణాలనూ బలిగొన్నది. రైతుల మహాపోరాటంతో దిగివచ్చిన కేంద్రం చట్టాలపట్ల వెనక్కి తగ్గినా రైతులపై అక్రమ కేసలు ఎత్తివేయలేదన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టంతో రైతులకు మోటార్లకు మీటర్లు బిగించే కుట్ర జరుగుతుందన్నారు. దరణి పోర్టల్ లో ఉన్న సాంకేతిక సమ్యస్యలు పరిష్కరించి పెండింగ్ లో ఉన్న పాస్ పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. ఏక కాలంలో రైతులకు లక్ష రూపాయల ఋణ మాఫీ చేయాలన్నారు. రెవిన్యు సదస్సులు నిర్వహించి గ్రామాల్లో పేరుకుపోయిన భూ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో కాల్వల్లో భూములు కోల్పోయిన రైతులకుఋపరిహారం అందించాలని త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలి. పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాలు అందివ్వాలని జిల్లాలో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసేందుకు చౌటుప్పల్ లో జరిగే జిల్లా మహాసభలకు 300 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరవుతున్నారని రైతులు ఈ మహాసభల జయప్రదం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, కందాటి వంశిదర్ రెడ్డి, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో ఎలాంటి వర్గాలు లేవు: సర్వేల్ మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఇలాంటి విభేదాలు లేవు వర్గం అనేది ఒకే ఒక్క వర్గం అది కాంగ్రెస్ వర్గం వర్గాలు అనేదానికి మునుగోడు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి తావు లేదు ఇప్పటికైనా జనాల్లో వచ్చే తప్పుడు వార్తలను మానుకోండి గతంలో జరిగిన నష్టానికి కార్యకర్తలు ఇప్పటిదాకా చాలా నష్టపోయారని అన్నారు వర్గాలు లేవని బహిరంగ సభ లో చెప్పిన వ్యక్తి చలమల కృష్ణారెడ్డి అని అన్నారు టికెట్ ఆశించిన చివరి వరకు ప్రయత్నం చేసి రాకున్నా కూడా కృష్ణారెడ్డి ఏమాత్రం నిరుస్తావా పడకుండా పార్టీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఎలక్షన్లో ముందున్న వ్యక్తిపై ఇలాంటి అభియోగాలు ఆయనపై మోపడం సరైనది కాదు అని ఇలాంటి తప్పుడు వార్తలను ఖండిస్తున్నామని సర్వేల్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలగోని బక్కులు గౌడ్,మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ షబ్బీర్, చిలుక రాజు లక్ష్మయ్య, అంజయ్య, శ్రీరామోజు హరి, శేఖర్ రెడ్డి, గుండె రాజేష్, సత్యనారాయణ, వీరమల్ల పెంటయ్య గౌడ్, సుర్వి గోపి, వర్ధం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్

కర్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల మండల కేంద్రంలో గత వారంలో అనారోగ్యం కారణంగా మరణించినటువంటి (చాకలి) సోమరాజు లావణ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మరియు వారి పిల్లలకు తమ వంతుగా 5000/- రూపాయలను ఆర్థిక సహాయం అందించి మరియు వారికి అండగా ఉంటానని తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ హామీ ఇవ్వడం జరిగింది. అలాగే యువజన సంఘం సభ్యులు ఐతరాజు శివ కుమార్ 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ మాధవులు రజక సంఘం సభ్యులు సోమరాజు రమేష్ సోమరాజు వెంకటేష్ ఐతరాజు కృష్ణ ఐతరాజు శంకర్ కారుకొండ మహేశ్వర్ సోమరాజు శేఖర్ సోమరాజు వెంకటయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## జెట్టి సినిమా తిలకించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 18 వార్తా మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని మనోజ్ థియేటర్ లో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జెట్టి సినిమా ను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామీణ యువకులు సినీరంగంలో రాణించాలని ఆయన అన్నారు.సినీ కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్, నియోజకవర్గ టిఆర్ఎస్వీ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,మెడి వెంకటేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజనుల అభివృద్ధికి కొరకు చివరి శ్వాస వరకు పోరాడుదాం

### దేవరకద్ర బాలన్న అధ్యక్షులు, జనసురక్ష ఫౌండేషన్

యాదాద్రి వార్త మిర్రర్ : మండల కేంద్రంలో శాంత బజార్ లోని శ్రీ వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి తదనంతరం, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసురక్ష ఫౌండేషన్ అధ్యక్షులు దేవరకద్ర బాలన్న విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలనుండి విచ్చేసిన బీసీ నాయకులు బీసీల చైతన్యం కోసం మరియు రాజ్యాధికారం కోసం మాట్లాడుతూ బిసిలు రాయితీలతో పాటు ప్రాజ్యధికరం కోసం పోరాడాలని తెలుపుతూ బిసి జనాభా అధికంగా ఉండే నియోజక వర్గాలలో ఇదే విధంగా బిసి కుల బంధువుల ఆత్మీయ సమ్మేలనాలు ఏర్పాటుచేసి రాజకీయ చైతన్యం తీసుకొచ్చే విధంగా తోడ్పాటు చేస్తామని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కృషిచేస్తానని తెలుపుతూ, బిసిలు రాజ్యాధికారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు బీసీ సంఘాల నాయకులు దొంతు ఆనందం, అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్



## రాష్ట్ర స్థాయి సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ వార్తా మిర్రర్: నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ మండలం, మంగళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఈ సందర్భంగా.. మంగళ పల్లి ప్రభుత్వ పాఠశాల బృందం ఆధ్వర్యంలో.. వారికి ఘన స్వాగతం పలికారు. తదుపరి అందరితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీల్లో తెలంగాణ పది జిల్లాల నుంచి (ఉమ్మడి జిల్లాలోని) క్రీడాకారులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడా జ్యోతి ని వెలిగించినారు. నల్గొండ వర్సెస్ రంగారెడ్డి జట్ల మధ్య క్రీడలు పోటీలు ప్రారంభించినారు.నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ మొదటిసారిగా మన నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మంగళపల్లి గ్రామంలో క్రీడా పోటీలను నిర్వహించడం చాలా సంతోషదాయకం ఇవాళ రాష్ట్ర స్థాయి 51వ సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఆటల పోటీలు ఇక్కడ మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది.సీఎం కేసీఆర్ నాయకత్వం లో క్రీడలకు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం నిర్మిస్తున్నారు. ఆటలు,ఆటల పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని, ఈ మూడు రోజులు జరిగే పోటీల్లో గెలుపొందిన జట్లు జాతీయస్థాయి పోటీలకు పంపిస్తారని ప్రతి ఒక్కరూ కొంత సమయం ఆటల కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి, వారి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.



## చిన్న నాయక్ స్మారక స్తూపాన్ని ఆవిష్కరించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

నేరేడు గోమ్ము నవంబర్ 18 వార్త మిర్రర్ : నేరేడు గోమ్ము మండలం పెద్ద మునిగల్ గ్రామానికి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న నాయక్ స్మారక స్థూపాన్ని శుక్రవారం నాడు దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరింత బలం బలోపేతానికి చెన్నా నాయక్ కృషి చేశారని ఆయన కొనియాడారు.. ఉమ్మడి చందపేట మండలంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త అని నాయకుడిని తన కుటుంబంలో ఒక సభ్యుల్లాగా చూసుకుంటుందని ఆయన అన్నారు.. భౌతికంగా చెన్నా నాయక్ లేకపోయినా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తల మనసులో ఉన్నాడని ఆయన తెలిపారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పెద్దదిక్కుల నిలబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీసీసీ మెంబర్ పీ ఏ సీ యస్ చైర్మన్ లు డాక్టర్ వేణుధార్ రెడ్డి,జాలే నర్సింహారెడ్డి,జడ్పీటీసీ శోభారాణి ఏవీ రెడ్డి, సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, కార్యనిర్వాక అధ్యక్షులు పాపా నాయక్,ఎంపీటీసీ యుగేందర్ రెడ్డి,భోజ్య నాయక్, సర్పంచ్ ముచ్చర్ల గిరి,గిరి యాదయ్య,హేము నాయక్,రమేష్ నాయక్,యూవజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు నాయక్, సయ్యద్ మెయిన్ పాషా,శ్రీరామ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ , పట్టా భూమిలో అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి.. చర్యలు తీసుకొని అధికారులు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ నియోజవర్గం దామరచర్ల మండలం లోని ఉమ్మడి కేశపురం గ్రామపంచాయతీలో ఉన్నతండా లైన సాత్ తండా, మాన్ తండా, నునావత్ తండా గ్రామాల నుంచి రోజుకి సుమారు 100 నుంచి 150 టిప్పర్ల తో ఎర్ర మట్టి దందా రోజు లక్షల్లో దందా జరుగుతున్న పట్టించుకోని మైనింగ్ అధికారులు, అక్రమంగా మట్టి తరలించే వారు ప్రభుత్వ భూమి మరియు పట్టా భూమిలో అక్రమంగా తరలిస్తున్నారని అనేకసార్లు మండల రెవిన్యూ అధికారికి మరియు జిల్లా మైనింగ్ అధికారులకు చెప్పినా ఫిర్యాదు చేసిన పట్టించుకోని పరిస్థితి నెలకొంది. అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న వారి నుంచి అధికారులకు లావాదేవీలు నడుస్తున్నట్లు తెలుస్తున్న సమాచారం ఉమ్మడి కేశపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గ్రామపంచాయతీలో ఏడు రోడ్డు కొంట్రపోల్ నుంచి ఆ గ్రామాలకు ఒకటే సింగిల్ రోడ్డు ఆ రోడ్డు గురించి భారీ దుమ్ము ధూళి రోడ్డు మొత్తం గుంతల మయం విపరీతమైన వేగంగా నడుపుతున్న టిప్పర్లు డ్రైవర్లకు అనేకసార్లు చెప్పిన పట్టించుకోని పరిస్థితి భారీ వేగంతో నడుపుతున్న బండ్లు టిప్పర్లను సీజ్ చేసి ఎర్ర మట్టి దండలు ఆపేయాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్న ఉమ్మడి గ్రామపంచాయతీ ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## రాష్ట్ర సర్కార్ నిధుల మళ్లింపునకు చెక్ పెట్టిన కేంద్రం ప్రభుత్వం

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : గ్రామ పంచాయతీలు, మండల పరిషత్,జిల్లా పరిషత్ బ్యాంకు అకౌంట్లలో 15 వ ఫైనాన్స్ కమిషన్ నిధులను కేంద్ర ప్రభుత్వం నేరుగా జమ చేసింది. స్థానిక సంస్థలు కొత్తగా తీసిన ఎస్బీఐ అకౌంట్లకు మార్చి నెలకు సంబంధించిన నిధులను ట్రయల్ రన్ గా బుధవారం ట్రాన్స్?ఫర్ చేసింది.ఇక మీదట రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండానే ఈ నిధులు పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్?ల ఖాతాల్లో జమ కానున్నాయి. అన్నారురాష్ట్ర సర్కార్ నిధుల మళ్లింపునకు చెక్ పెట్టింది కేంద్రం పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు రిలీజ్ చేస్తున్నప్పటికీ.. ఆ నిధులను రాష్ట్ర సర్కార్ ఇతర అవసరాలకు మళ్లిస్తోందన్న. ఆరోపణలున్నాయి. అన్నారు రాష్ట్ర సర్కార్ పెత్తనానికి కత్తెర వేసేందుకే కేంద్రం ఇలా జీపీల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. తెలిపారు ఉప్పల లింగస్వామి

# గ్రామీణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

### పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ




డిండి నవంబర్ 18 వార్త మిర్రర్ : పత్తి ఉత్పత్తిలో భాగస్వామ్యం అయ్యే గ్రామీణ కార్మికులకు, చిన్న సన్న కారు రైతులకు సామాజిక భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కోరారు.శుక్రవారం డిండి మండలం రహమంతా పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐఎల్ఓబిఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన పత్తి కార్మికుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాన వాణిజ్య పంటగా పత్తి ఉత్పత్తి ఉందని అన్నారు. ప్రపంచ పత్తి ఉత్పత్తిలో భారతదేశంలో 25 శాతం ఉత్పత్తి అవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రత్తి ఉత్పత్తిలో దాదాపు 6 కోట్ల మంది రైతులు 10 కోట్ల మంది గ్రామీణ కార్మికులు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రత్తి పంట ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ప్రతి ఉత్పత్తిలో భాగస్వామ్యమైన సన్న మధ్య రైతులకు, వ్యవసాయ కూలీలకు సామాజిక భద్రత, కార్మిక చట్టాలు అమలు కోసం ఐఎల్ఓ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్) కృషి చేస్తుందని అన్నారు. కార్మిక హక్కుల ప్రయోజనాల కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు ,శ్రమకు తగ్గ వేతనాలు పెంచాలనీ కోరే హక్కు ఉంటుందని అన్నారు. కార్మికుల ప్రయోజనాలు కాపాడడం కోసం బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం కోసం ,స్త్రీ పురుష వేతనాల వ్యత్యాస నివారణ కోసం, పని ప్రదేశాల్లో మహిళలకు కనీస సౌకర్యాలు, రక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. పిల్లలను బడికి పంపాలని పనిలో పెట్టుకోవడం చట్టరిత్యా నేరమని పేర్కొన్నారు.అసంగటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని కోరారు. గ్రామీణ కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నియోజక వర్గ అద్యక్షులు నూనె వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచి తూము వెంకట్ రెడ్డి, జన్ సహాస్ సంస్థ రాష్ట్ర నాయకులు, డి రాకేష్, ప్రకాశ్,రవి,విజయ్, సందీప్, గ్రామంలోని కార్మికులకు ఈ శ్రమ్ కార్డు ఇవ్వడం జరిగింది. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయల బీమా వస్తుందని, అంగవైకల్యం ఏర్పడితే లక్ష రూపాయలు వస్తాయని పేర్కొన్నారు.గ్రామ కోఆర్డినేటర్ శ్రీనివాస్, హనుమంత్,రంగయ్య పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు**

**దేవరకొండ ఎమ్మెల్యే,టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**



దేవరకొండ నవంబర్ 18 వార్త మిర్రర్ : దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అని ఆయన కోరారు. పట్టణాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే ధృడ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో నిర్వహించిన పట్టణ ప్రగతిలో భాగంగా పెండింగ్ లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నదని అన్నారు.ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.పట్టణంలో అహ్లాదాన్ని పంచే మినీ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు .దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీల జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.గజ్వేల్ లో ఏ విధంగా అభివృద్ధి జరిగిందో అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని పట్టణాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పనిచేస్తున్నారు అని తెలిపారు.పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి షాదీముబారక్, ఆసరా పెన్షన్లు, అమ్మఒడి, కేసీఆర్ కిట్, దళిత బంధు, వంటి మరెన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,స్థానిక కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్, పొన్నబోయిన సైదులు,తౌఫిక్ ఖాద్రీ,మూడవత్ జయప్రకాష్ నారాయణ,మహమ్మద్ రైస్, బొడ్డుపల్లి కృష్ణ, చిత్రం ప్రదీప్,కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు,కదరీ తిరపతయ్య, SK మైబెలి, ఇలియస్,అజీమ్,జింకల లింగయ్య, రమావత్ ఉమెందర్,రాంకోటి,తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యావిధానం రద్దుకై, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ బిల్లు అమలుకై ఉద్యమిద్దాం

**నవంబర్ 25న జరిగే పార్లమెంట్ మార్చ్ కరపత్రం విడుదల**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**



దేవరకొండ నవంబర్ 18 వార్తా మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో నవంబర్ 25 న జరిగే పార్లమెంట్ మార్చ్ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం 10ం2ం3కి బదులుగా 5ం3ం3ం4 నూతన జాతీయ విద్యావిధానం తీసుకువచ్చి విద్యను ప్రయివేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు.యువతకు స్ఫూర్తి అయిన భగత్ సింగ్, అంబేద్కర్,పెరియార్, నారాయణగురు వంటి వారి జీవిత చరిత్రలను పాఠ్య%శీ%శాల నుంచి తొలగించి బ్రిటిష్ వారికీ తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదడులో మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారు. విద్యార్థుల మధ్య మత విభజన చేయడానికి హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడుతున్నారు. జోతిష్యం,వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థులలో మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నారని,విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పేరుతో పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు.మెడికల్ ఎంట్రన్స్ నీట్ ను ప్రాంతీయ భాషలలో నిర్వహించకపోవడం వలన దక్షిణాదిన ప్రతిభ వున్న విద్యార్థులు సైతం నీట్ లో అర్హత సాధించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులపై మోడీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గత 8 సంవత్సరాల కాలంలో ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి లాంటి 36 ప్రీమియర్ విద్యాసంస్థలను వివిధ రాష్ట్రాలలో నెలకొల్పిన, తెలంగాణాలో ఒక్క విద్యాసంస్థను కూడా నెలకొల్పలేదని, విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు ఇప్పటికి నోచుకోలేదని జిల్లాకొక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలనీ చట్టం చెపుతున్న ఏర్పాటు చేయలేదని ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమల ఏర్పాటును మోడీ ప్రభుత్వం విస్మరిస్తున్నది. ఈ తరుణంలో ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ బిల్లును తీసుకు రావాలని నూతన విద్యావిధానం పేరుతో విద్యా కాషాయీకరణ కుట్రలను తిప్పికొట్టడానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నూతన జాతీయ విద్యావిధానం 2020 బిల్లును రద్దు చేయాలనీ తదితర సమస్యల సాధనకై ఛలో పార్లమెంట్ మార్చ్ కి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్,డివిజన్ ఉపాధ్యక్షురాలు బాసవాడ శైలజ, మండల కార్యదర్శి పెనీవెల్లి శివ, డివిజన్ నాయకులు ఎండి ముజ్జు,నూనె హైమావతి,నేనవాత్ అజయ్,పల్లె ఆంజనేయులు, ఎన్ మనోహర్,స్వామి, ఎన్ శివ,లక్ష్మణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షవర రంగంలోకి రిలయన్స్ రావడాన్ని నిరసిస్తూ అంబానీ దిష్టిబొమ్మ దగ్ధం



మిర్యాలగూడ వార్త మిర్రర్ :హెయిర్ కటింగ్ రంగంలోకి రిలయన్స్ రావడాన్ని వ్యతిరేకిస్తు శుక్రవారం మిర్యాల గూడ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియచేసి రిలయన్స్ అధినేత అంబానీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ రెక్కాడితే, డొక్కాడని పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్న క్షవర వృత్తిదారుల జీవనాన్ని దెబ్బతీసే విధంగా రిలయన్స్ అంబానీ లాంటి బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ కంపెనీలు,కార్పొరేట్ సెలూన్లు ముందుకు రావడం చాలా బాధాకరం.చివరకు సేవా,సంప్రదాయ వృత్తిని కూడా వ్యాపారం చేయడం సిగ్గుచేటన్నారు.కార్పొరేట్ వ్యవస్థ ద్వారా సేవా వృత్తిని వ్యాపారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. వీటిని ఏర్పాటు చేయకుండా అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని,నాయి బ్రాహ్మణుల (సెలూన్ల) క్షవర వృత్తి భద్రత కోసం ప్రభుత్వం జీవో జారీ చేయాలని,సెలూన్లను నడుపుతూ జీవనాధారం పొందుతున్న నాయి బ్రాహ్మణులకు అండగా నిలవాలని,నాయి బ్రాహ్మణుల కులవృత్తి హక్కును ఇతర సామాజిక వర్గ,కులస్తులకు, బడా పెట్టుబడిదారీ కంపెనీలకు,అవకాశం ఇవ్వకుండా,క్షవర వృత్తిపై,నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి పేటెంట్ హక్కు కల్పించాలి. బంటు వెంకటేశ్వర్లు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగొని మహేష్ గౌడ్,బెజ్జం జానయ్య, ఫరూక్,కృష్ణ,రమేష్,నాగరాజు యాదవ్, లక్ష్మణ్, రాము, సురేష్, రవీందర్, శంకర్, మురళి,విజయ్ తదితరులుపాల్గొన్నారు.



## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రతి విద్యార్థి కంప్యూటర్ విద్యను నేర్చుకోవాలి: ఎంపీపీ కొమ్ము మధు**

**విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7 కంప్యూటర్లు డిజిటల్ పరికరాల వితరణ**

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 18/11 : తెలకపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాతలు, ఫౌండేషన్లు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కారువంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి సతీమణి ఇందిరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సురేష్ రెడ్డి మంజుల లు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు 7 కంప్యూటర్లు, డిజిటల్ తరగతుల నిర్వహణ పరికరాలు, తరగతులకు సాఫ్ట్వేర్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషను కంప్యూటర్ విద్యను నేర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి స్వామి, ఉప సర్పంచ్ అమరేందర్ రెడ్డి, ఎంపీటీసీ నారాయణమ్మ ,ఎంపీడీవో చెన్నమ్మ, ఎస్ఎంసి చైర్మన్ కాశన్న, సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## బహిరంగ సభకు బయలుదేరిన మున్సిపాలిటీ కార్మికులు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ మున్సిపాలిటీ కార్మికులు చలో హన్మకొండక సిఐటియు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అమంగల్ మున్సిపాలిటీ నుండి ఈరోజు వెళ్లడం జరిగింది మా యొక్క డిమాండ్ మున్సిపల్ ఉద్యోగ కార్మికుల పర్మినెంట్ ,డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా 21 వేల వేతనం పెంపకై ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు జంతిక విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కొమ్ము యాదమ్మ మీసాల గోపాల్, ప్రధాన కార్యదర్శి వింజమూరు నరసింహ, కార్యదర్శి కంబాలపల్లి సుగుణమ్మ కోశాధికారి రాములు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## భక్త మార్కండేయ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి, శ్రీ భక్త మార్కండేయ దేవాలయం గుడి దగ్గర కమ్యూనిటీ హాల్ భూమి పూజ కు హాజరు అయిన ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మెంబర్లు ప్రెసిడెంట్ ఎంగలి బాలకృష్ణ అవ్వరి శివలింగం,గాజుల సత్తిరాములు, ,, బిమనపల్లీ దుర్గయ్య, ఆప్పం శీను, ఎంగలి యాదగిరి, మామిడి శెట్టి రవి ,చెరుకు రవి, పున్న వెంకటేష్ రచ్చ వెంకటేష్ ఎంగలి రఘు చిలివెరు వాసు, బావండ్ల భాస్కర్, శంకర్, రాజు, కోట అశోక్, చెరుకు వెంకటయ్య, పున్న శీను టైలర్ పున్న శీను కిరాణం పాలది శ్రీను, మాకం లింగం మహిళా సంఘం అధ్యక్షులు అప్ప అలివేలు పెంటమ్మ లత అలివేలు వసంత కవిత మరియు తదితర కార్యకర్తలు పాల్గొనినైనది



## ఎంపీ అరవింద్ ఇంటి పై జరిగిన దాడికి నిరసనగా కోరుట్ల పట్టణంలో రహదారి పై బిజెపి నాయకుల ధర్నా రాస్తారోకో

కోరుట్ల,వార్త మిర్రర్ 18 : కోరుట్ల పట్టణం లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంటిపై దాడి హేయమైన చర్య అని బీజేపీ నాయకులు అన్నారు.ఎంపీ ఇంటిపై టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడిని ఖండిస్తూ కోరుట్ల బీజేపీ నాయకులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.సురభి నవీన్ ఆధ్వర్యం లో కార్యకర్తలు కోరుట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై రాస్తా రోకో నిర్వహి ంచి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా సురభి నవీన్ మాట్లాడుతూ.ఎంపీ ఇంటిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసారు. పిసారి నర్సయ్య ,రాచమడుగు శ్రీనివాస్ రావు, మడవేని నరేష్ ,సుధవెని మహేష్, చిరుమళ్ల ధనుంజయ్,ఆకుల రంజిత్, మురళి, పోతుగంటి శ్రీనివాస్, సడిగే మహేష్ ,గోనెల రాజశేఖర్,క్రాంతి,రుద్ర విగ్నేష్ ,వాసాల నవీన్ పాల్గొన్నారు



## మిర్యాలగూడ నూతన ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన చెన్నయ్య

మిర్యాలగూడ వార్త మిర్రర్ :నల్గొండ జిల్లా, మిర్యాలగూడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా బి చెన్నయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక శాస నసభ్యులు నల్లమోతు భాస్కర్ రావును ఎమ్మెల్యే క్యాంపులో మర్యాదపూర్వకంగా కలిసి బోకే ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ అనిల్ పాల్గొన్నారు. ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన చెన్నయ్య 2005లో గ్రూప్ 2 లో ఎంపిక అయిన తర్వాత తహసీల్దారుగా ఖమ్మం, కరీంనగర్, వరంగల్, మెదక్, జిల్లాల్లో ఎమ్మార్వోగా బాధ్యతలు నిర్వహించారు.2017లో పదోన్నతి పొంది ఆర్డీవోగా హుజూరా బాద్, సిద్దిపేట జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. పలువురు రెవిన్యూ అధికారులు శు భాకాంక్షలు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

కోరుట్ల, వార్త మిర్రర్ 18 : కథలాపూర్ మండలం శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి కృషితో మంజూరు అయిన కథలాపూర్ మండల బొమ్మేన గ్రామానికి చెందిన 1.MD. చంద్మియా చంద్ పాషా S/o నాసిరుద్దీన్ కి 60,000౹00 రూపాయలు విలు వైన ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరైన చెక్కును అందజేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి వారి వెంట భూషణ్ రావు పేట్ ప్యాక్స్ డైరెక్టర్ గుండారపు గంగధర్, కథలాపూర్ మండల రైతు సమితి సభ్యులు బద్ధం మహేంధర్,తెరస పార్టీ మండల మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, కథలాపూర్ మండల టీ ఆర్ ఎస్వీ అధ్యక్షుడు చెక్క పెల్లి రాజ్ కుమార్, మండల ఓసి సెల్ అధ్యక్షుడు రొక్కం హరీష్ రెడ్డి,పుంద్ర జనార్దన్ రెడ్డి,గడ్డం శేఖర్ రెడ్డి, బద్ధం తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బాలో పోస్టులకు పైరవీల తెగులు

### అర్హులకు మొండిచేయి.. అనర్హులకే అందలం.. వితంతువులకు ప్రాధాన్యత కరువు



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు పైరవీల తెగులు సోకింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు కాసులకు కక్కుర్తి పడి అలహాలుకే పోస్టులు దక్కేలా విశ్వ ప్రయత్నాలు జరుపుతున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. మధ్యవర్తుల ప్రమేయంతో అర్హులకు మొండి చేయి చూపించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుం టున్నారు. అన్ని విధాల అర్హత కలిగిన నిరుపేద వితంతు మహిళలు వివిధ పోస్టులకు దరఖాస్తులు పెట్టుకున్న.. వారికి ప్రాధాన్యం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కొర్కిశాల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులు, ఒక స్కావెంజర్ పోస్టు ఖాళీగా ఉండగా.. అసిస్టెంట్ కుక్ పోస్టులకు 40 మంది, స్కావెంజర్ పోస్టుకు 15 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఈనెల 16న దరఖాస్తుదారులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూ నిర్వహించిన అధికారులు పైరవీకారులకే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. అర్హులైన పేదలకు కాకుండా పైరవీలతో చేతులు తడిపే వాళ్లకే పోస్టులను అప్పగించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నట్లు మండలంలోని పలువురు మేధావి వర్గాలు చెబుతున్నారు. పేదరికంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వితంతు మహిళలకు అర్హత ఉన్న చోటు దక్కని పరిస్థితి ఏర్పడుతుంది. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలోని పోస్టులు అంగట్లో సరుకులు కొన్నంత సులభంగా పైరవీకారులు తమ ప్రతాపాన్ని చూపెట్టి పోస్టులను గద్దల్లా తన్నుకుపోయేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని, అందుకు మండల అధికారులు సుముఖంగా ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టకపోతే పోస్టులన్నీ అనర్హులకు వెళ్లే అవకా శాలున్నాయని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న పోస్టుల్లో అర్హులైన పేదలను నియమించి ఆదర్శంగా నిలవాలని మండల ప్రజలు, వివిధ గ్రామాల సర్పంచులు కోరుతున్నారు.

**మూడు పోస్టుల్లో ఏడుగురుని ఎంపిక చేసాం**

మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు మొత్తం 55 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఏడుగు రిని ఎంపిక చేసాం. ఎంపికైన ఏడుగురికి సమాచారం ఇచ్చి సోమవారం ఆశ్రమ పాఠశాలకు పిలిపిస్తాం. వచ్చిన వారిలో మెరుగైన పనితీరు కనబరిచిన ముగ్గురిని ఎంపిక చేయడం జరుగుతుంది. **- ప్రభాకర్ ఎంఈఓ**



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం

### ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలంలోని తన్నీరు బాలమ్మ ఆర్థివ దేహానికి పూలమాలవేసి మరొక్కసారి తన దయా హృదయాన్ని చాటుకున్న పూసల రాష్ట్ర నాయకులు నూతన గంటి పురుషోత్తం నిన్న పరమప దించిన తన్నీరు బాలమ్మ దాన సంస్కరణలో భాగంగా ఆమె కు పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాల నీ వాళ్ల కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు నా వంతు నేను అందిస్తానని హామీ ఇస్తూ ఆర్థిక సాయంగా 5000 రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూతన గంటి పురుషోత్తం జిల్లా నాయకులు నూతన గంటి భాస్కర్ కుల పెద్దలు కందుకూరు వెంకటేష్ లక్ష్మణ్ అశోక్ నరేష్ శ్రీను మై రాజ్ కిరణ్ దానయ్య పాల్గొనడం జరిగింది

# ఈడబ్ల్యుసి పేరిట అగ్రవర్ణాలకు 10 శాతం కోటా సబబేనా?

### బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



భూపాలపల్లి : వార్త మిర్రర్ : దేశంలోని అగ్రవర్ణాల వారికి ఈడబ్ల్యుసి పేరుతో కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. టేకుమట్ల మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యుసి పేరిట 10 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెడితే..రాజ్యాంగానికి విరుద్ధంగా తీర్పునివ్వడాన్ని సుప్రీంకోర్టు పునసమీక్షించుకోవాలని ఆయన కోరారు. దేశంలో ఉన్న వివిధ కులాల వారిలో అగ్రవర్ణాల వారిని ఒక విధంగా..చిన్నా చితకా కులాల వారిని మరో విధంగా చూడటం హేయనీయమన్నారు. సుప్రీంకోర్టుకు బీసీలు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరగా..దేశంలో 50 శాతం రిజర్వేషన్ మించదని సుప్రీంకోర్టు వారికి తోచిన విధంగా సుమోటగా చెప్పటం సబబేనా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో, దేశంలో బీసీలకు 56 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వారికి ఒక విధంగా.. అగ్రవర్ణాల వారికి మరో విధంగా న్యాయం చేయాలని రాజ్యాంగంలో ఎక్కడైనా రాసి ఉందో చెప్పాలని కోరారు. అగ్రవర్ణాల వారికి పెద్ద చదువులకు అవకాశాలు, అగ్రవర్ణాల వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, అగ్రవర్ణాల వారికే ఎంపీ, ఎమ్మెల్యే సీట్ల అని ఆయన దుయ్యబట్టారు. అగ్రవర్ణాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తే.. సీలింగ్ దాటాదా? బీసీలను 50 శాతం అడుగుతే సీలింగ్ దాటుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అగ్రవర్ణాల వారిని గద్దించి.. బీసీలు పదవులు చేపట్టినప్పుడే బీసీలకు సమన్యాయం జరుగుతుందని, అందుకే ఈ శీతాకాల సమావేశాల్లో పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు.

## కార్యకర్తల సైనిక స్ఫూర్తితో 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : రానున్న 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డితో వారు ప్రారంభించారు. అనంతరం స్థానిక అమ్మ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత సాయి సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని అభివృద్ధి చేసింది కూడా కాంగ్రెస్ పార్టీయేనన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించి పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ, కేడి పాలనను అంతమొందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, నాయకులు నీరటి మహేందర్, క్యాతారాజు రమేష్, పోలినేని లింగరావు తక్కళ్లపల్లి రాజు, ప్రసాద్, రఫీ యార రవికుమార్, దేవేందర్ రెడ్డి, మండ రవి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



రేగొండ : వార్త మిర్రర్ : ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలంలోని ధుంపిల్లపల్లి వ్యస్తవ్యుడు ఆర్ఎంపి వైద్యుడు బండి మల్లయ్య జ్ఞాపకార్థం ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో వైద్య సేవలు అందిచడమే కాకుండా ఆర్.ఎం.పి పి.ఎం.పి వ్యవస్థ మణిగడకు మల్లయ్య కృషి కీలకం అన్నారు. మల్లయ్య పట్ల గ్రామ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆర్ఎంపి వ్యవస్థకే ఆదర్శం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వైద్య సేవలు ప్రవేశపెట్టినప్పటికీ కరోనా వంటి సమయంలో ఆర్ఎంపీల సేవలు అభినందనీయమన్నారు.పల్లెల్లో ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నప్పటికీ భయపడకుండా వైద్యం చేయడంలో ఆర్ఎంపీల సేవలు ప్రశంసనీయం అన్నారు.ఆర్ఎంపీ వైద్య సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మల్లయ్య మరణం పట్ల సంతాపం వ్యక్తం,చిత్ర పటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ వైద్య శిబిర కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ,గ్రామ సర్పంచ్ మెరుగు విజయ్ కుమార్,గణపురం మండల అధ్యక్షులు కూతురు రమణయ్య,రేగొండ మండల అధ్యక్షులు గోపు రాంరెడ్డి,పరకాల మండల అధ్యక్షులు నాగుర్ల సంతోష్ ఆర్ఎంపీ మిత్ర బృందం, గ్రామ ప్రజలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాలవారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం

### నిజాంపేట్ లో సీఎస్ఆర్ నిధులు రూ.17 కోట్లతో నిర్మిస్తున్న గురుకుల మహిళా డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు, ఎమ్మెల్యే



నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ నిజాంపేట్ లో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సహకారంతో కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సిఎస్ఆర్ )లో భాగంగా రూ.17 కోట్ల నిధుల ద్వారా నూతనంగా చేపడుతున్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట) భవన నిర్మాణ పనులకు శుక్రవారం మంత్రులు కొప్పుల ఈశ్వర్, మల్లారెడ్డి, ఎమ్మెల్యే కేపి వివేకానంద్, హెచ్ఏఎల్ డైరెక్టర్ అలోక్ వర్మ, హెచ్ఏఎల్ ఏవీయనిక్స్ డివిజన్ జిఎం అర్జున్ జె సర్కటే, టీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ రోనాల్డ్ రోస్ ఐఎఎస్, టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కుమార్ గౌడ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహా రెడ్డి, స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే మహదాశయంతో సీఎం కేసీఆర్ గురుకులాలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారన్నారు. వెయ్యి గురుకులాలలో సుమారు 6 లక్షల మందికి ఇంగ్లిష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పోషకాహారాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మాయిలు తమ చదువులను మధ్యలోనే ఆపేయకుండా నిరాఘాటకంగా కొనసాగించేందుకు ప్రత్యేకంగా 30 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జగద్గిరిగుట్ట పాఠశాల, కాలేజీకి శాశ్వత భవనాన్ని సమకూర్చేందుకు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా హెచ్ఏఎల్ ముందుకు వచ్చి రూ.17కోట్లు మంజూరు చేయడం, నేడు శంఖుస్థాపన చేయడం సంతోషదాయకమన్నారు. మరిన్ని సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హెచ్ఏఎల్ అధికారుల సేవాభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ మరియు అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వాక్యాలు చేసిన నిజామాబాద్ ఎంపీ అరవింద్ పై ధ్వజమెత్తిన భువనగిరి టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం పాండు



యాదాద్రి వార్త మిర్రర్ : నిజామాబాద్ పసుపు బోర్డు పేరుతొ ఓట్లు వేయించుకొని హామీలను గాలికి వదిలిన అరవింద్ ఆడబిడ్డపై రాజకీయులు చేయడం సిగ్గుచేటన్నారు రాజకీయ విలువలు మరిచి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై మర్యాద లేకుండా మాట్లాడుతూ కవిత గారిపై వ్యక్తిగతంగా వాక్యాలు చేయడం మనుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు చెప్పారు అంటున్న ఎంపీ అరవింద్ కాంగ్రేస్ నేతలతో నిత్యా సంబంధాల్లో ఉన్నట్టు ఒప్పుకుంటున్నట్టే కదా అని ఎద్దేవా చేసారు



# గోలి శ్రీనివాస్‌రెడ్డితోనే కల్వకుర్తి అభివృద్ధి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అది కేవలం గోలి శ్రీనివాస్ రెడ్డి తోనే అని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు యువకులు సైతం వినిపించడం జరిగింది



# బెంగాల్ తరహా రాజకీయాలకు తెరలేపిన తెలంగాణ రాష్ట్ర సమితి

## బి జే వైఎం జిల్లా అధికార ప్రతినిధి సుర్వి రాజు గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ బెంగాల్ తరహా రాజకీయాలకు తెరలేపిందని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సుర్వి రాజు గౌడ్ మండిపడ్డారు.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గూండాలు దాడి చేయడం, పిరికి పంద చర్య అని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతున్నదని, టిఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూడబోతున్నదని తెలుసుకొని సిఎం కెసిఆర్ బెంగాల్ తరహా రాజకీయాలకు పాల్పడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ అర్వింద్ పిలుపునిస్తే మీ గడీల గోడలను బద్దలు కొడతామని ఆ తర్వాత మీకు శంకరగిరి మాన్యాలే గతి అని ఎద్దేవా చేశారు.



# ఆర్ & బీ మరియు పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశమైన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ వార్త మిర్రర్: నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని రోడ్లు మరియు భవనాలు పెండింగ్ పనులు పూర్తి కావాల్సిన కొత్త రోడ్ల పనుల గురించి డీఈ, ఏఈ లని అడిగి తెలుసుకున్నారు. ఇంకా రావాల్సిన రోడ్లు, నిధులు మంజూరు విషయం గురించి త్వరలో సీఎం కేసీఆర్ సంబంధిత పై అధికారులతో మాట్లాడి, మంజూరు చేపిస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తోనే కల్వకుర్తి అభివృద్ధి

## ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి కల్వకుర్తి నియోజకవర్గం లో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తనలోని మానవత్వానికి చాటుతూ ప్రజలకు తోడుగా నీడగా ఉంటున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి మరొకసారి అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత.

కోరుట్ల, వార్త మిర్రర్ 18. : కథలాపూర్ మండలం శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి కృషితో మంజూరు అయిన కథలాపూర్ మండల బొమ్మెన గ్రామానికి చెందిన 1. MD. చంద్మియా చంద్ పాషా S/o నాసిరుద్దీన్ కి 60,000౹00 రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరైన చెక్కును అందజేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి వారి వెంట భూషణ్ రావు పేట్ ప్యాక్స్ డైరెక్టర్ గుండారపు గంగధర్, కథలాపూర్ మండల రైతు సమితి సభ్యులు బద్ధం మహేంధర్,తెరస పార్టీ మండల మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, కథలాపూర్ మండల టీ ఆర్ ఎస్వీ అధ్యక్షుడు చెక్క పెల్లి రాజ్ కుమార్, మండల ఓసి సెల్ అధ్యక్షుడు రొక్కం హరీష్ రెడ్డి,పుంద్ర జనార్దన్ రెడ్డి,గడ్డం శేఖర్ రెడ్డి, బద్ధం తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# చేపల పెంపకంపై యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ప్రారంభం




హుజూర్ నగర్ నవంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలో గడ్డిపల్లిలో యువత చేపల పెంపకం పై వృత్తి నైపుణ్య శిక్షణ ను పొంది మ త్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలనీ శ్రీ అరబింద గ్రామీణాభవృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కేవీకే గడ్డిపల్లి లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఔస్థాహిక యువత కు జాతీయ మ త్స్య అభివృద్ధి మండలి , ప్రధాన మంత్రి మ త్స్య సంపద యోజన పథకం వారి ఆర్థిక సహకారం మరియు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్ట మ్ హైదరాబాద్ వారి సంయుక్త సహకారం తో నిర్వహిస్తున్న 15 రోజుల శిక్షణ కార్యక్రమం ఆరో బ్యాచ్ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని శిక్షణ ను ప్రారంభించి యువత ను ద్దేశించి ప్రసంగించారు. యువత వృత్తి నైపుణ్యత శిక్షణ పొంది చేపల పెంపకం చేపట్టడం, వరి సాగు కు అనువుగాని భూముల్లో చేపల పెంపకం చేపట్టి స్వయం ఉపాధి ని పొంద వచ్చునని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం నీటి వనరులు సమృద్ధిగా ఉండడంతో యువత మంచి నీటి చేపల పెంపకం పై ఆసక్తి చూపిస్తున్నారని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు హెడ్ బి. లవకుమార్ అన్నారు . తదుపరి 15 రోజుల పాటు నిర్వహించే మ త్స్య పరిశ్రమ లో చేపల పెంపకం యాజమాన్యం, పట్టుబడి విలువదారిత ఉత్పత్తుల తయారీ, క్షేత్ర సందర్శన తదితర నిర్వహించ బడే అంశాల మరియు వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా యువత చేపల పరిశ్రమలో ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాల గురించి తెలిపారు. సిప్స్ సంస్థ జూనియర్ కన్సల్టెంట్ కుమారి ఉదయం మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో చేపల పెంపకం పై యువతకు కెవికె గడ్డిపల్లి ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ముఖ్యంగా మహిళలు చేపలతో విలువాదా రిత ఉత్పత్తులు తయారు చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సీప్స్ సంస్థ ప్రతినిధి కుమారి సుష్మ , కేవీకే శాస్త్రవేత్తలు నరేష్, ఏ. కిరణ్, డి. నరేష్, డి. ఆదర్శ్ , ఏ నరేష్ డా. టి. మాధురి ఎన్ . సుగంధి ల తో పాటు ఉషారాణి, మమత, నిర్మల, కావేరి, ప్రమీల, రాజేష్, భద్రాచలం, నాగరాజు, మహేందర్, సాగర్ ల తో పాటు 30 మంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసిన ఐక్యత ఫౌండేషన్

## చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని గ్రామాలను తండాలను పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి చిన్నప్పటి నుండే పాఠశాలల్లో విద్యర్థులు క్రీడలో మేలుకువలు తెలుసుకొని మంచి నైపుణ్యత సాధించి అతర్జాతీయ స్థాయిలో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకరావాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండ నగరగడ్డ తండ లాలు తండా గుండాల ఏకలవ్య విద్యాలయంలో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమాకూర్చిన టెన్నిసు బాల్ క్రీడా సామాగ్రిని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి ఏకలవ్య విద్యాలయం ప్రిన్సిపాల్ సరస్వతి కి అందించారు అదే విదంగా మర్రిగుంత తాండ నగరగడ్డ లాలూ తాండా విద్యర్థులు యువకులకు క్రికెట్ కిట్టును అందించారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ హరిహరక్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ కార్యక్రమం

## పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : ఎల్ బి నగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్లో ని బైరమల్ గూడా శ్రీ హరిహరక్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ ఎల్ బి నగర్ బీజేపి నేత వంగా మధు సూదన్ రెడ్డి స్వామివారి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు మరియు అయ్యప్ప స్వామి భక్తులు భక్తులు పాల్గొన్నారు..




# లయన్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

కళ్యాణ్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : దుప్పట్ల పంపిణీ పండుగలో భాగంగా కళ్యాణ్ నగర్ మోతీ నగర్ విద్యుత్ ఉద్యోగులు మరియు లయన్స్ క్లబ్ సహకారంతో ట్రాన్స్కో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ లయన్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 250 దుప్పట్లు పారిశుద్ధ కార్మికులకు రోడ్డు వైపున చిన్న చిన్న పనులు చేసుకునే పేదలకు దుప్పట్లు పంచడం జరిగింది, హిమకీర్తి అపార్ట్‌మెంట్ కళ్యాణ్ నగర్, సోషల్ రెస్పాన్సిబిలిటీ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మరియు తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు లయన్ చెన్నబోయిన నాగరాజు ఫోర్‌మెన్ ట్రాన్స్కో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ టిఈఈ 1104 యూనియన్ రసుల్లా సర్వేశ్వర్ %ఙుజు% 1104 యూనియన్ రీజినల్ సెక్రటరీ బంజారాహిల్స్ సర్కిల్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ గ్రీన్ ల్యాండ్స్ ఈఆర్వో ట్రెజరర్ టిఈఈ 1104 యూనియన్, బంజారాహిల్స్ సర్కిల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# కార్మికుల కష్టాల్లో ఎల్లవేళలా ముందుంటా

## టిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో దూలపల్లి ప్రాంతంలోని సాయి శ్రీ కోచ్ బిల్డర్స్ కంపెనీలో బస్ సీట్ల కుట్టే పనిచేసిన నరేష్ అనే కార్మికుడు తనకు రావలసిన జీతాన్ని ఇవ్వకపోగా యజమాన్యం ఇబ్బంది పెడుతున్న విషయాన్ని టిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్ కు తెలియజేస్తే వెంటనే స్పందించిన రవిసింగ్ కంపెనీ యజమాన్యంతో చర్చించి కార్మికుడు నరేష్ రావలసిన జీతాన్ని ఇప్పించడం జరిగింది, కార్మికుడు మాట్లాడుతూ రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, న్యాయం చేసినందుకు నేను మాకుటుంబ సభ్యులు, నీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, సంతోష్ గౌడ్, మనోజ్ కుమార్, దేవేందర్ సింగ్, అశోక్ చారి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ: జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల్ మండలం నల్ల వారిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 60 మంది 1 తరగతి నుండి 5 తరగతి వరకు విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా వెంకట్ రెడ్డి మరియు శ్రీశైలం (వంశీ ) ముందుండి క్రీడా దుస్తులు పంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాకూడదని నియోజకవర్గంలో చదువుకునే ఆసక్తి వుండి తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఎవరైనా నా ట్రస్ట్ ద్వారా చదివించడానికి ముందుంటానని తలకొండపల్లి జెడ్పిటిసి వెంకటేష్ అన్నారని వెంకట్ రెడ్డి స్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. పేదరిక నిర్మూలనకు విద్య ఒక్కటే మార్గమని కూలీనాలీ చేసుకొని రోజులు గడుపుతున్న మీ కన్న తల్లిదండ్రుల కల నెరవేర్చాలని విద్యార్థులను కోరారు అన్ని వెంకట్ రెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహమూబా



బేగం, ఉపాధ్యాయులు గోపాల దాస్ సత్య లాల్ నాని పవన్ రాములు జంగయ్య దేవేందర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్ట భూదేవీహిల్స్‌లో మంచినీటి సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యేకేపి వివేకానంద్

## సంతోషం వ్యక్తం చేస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు, బస్తీ వాసులు

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని భూదేవీ హిల్స్ లో మిషన్ భగీరథలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరాను శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. భూదేవీ హిల్స్ లో మంచినీటి సరఫరాను ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, కృష్ణ గౌడ్, అంజన్ గౌడ్, వేణు యాదవ్, మారయ్య, బాబు గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, మక్సూద్ అలీ, శశిధర్, మహేందర్, ఇందిర గౌడ్, చారి



మరియు సొసైటీ ప్రెసిడెంట్ బాల కృష్ణ, తిరుమల్ రెడ్డి, రామ కృష్ణ, కృష్ణా రావు, త్రివేణి, నాగాచారి, జూపల్లి వెంకటేష్, రజనీష్, విఠల్, మల్లాచారి తదితరులు పాల్గొన్నారు.



## బాచుపల్లిలో అగ్నిప్రమాదంలో ఇండ్లు కాలిన నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే చేయూత

### తక్షణ సాయంగా రూ.2 లక్షలు అందజేత

బాచుపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి 20వ డివిజన్ ఇందిరా నగర్ కాలనీలో నిన్న సాయంత్రం కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా 9 ఇండ్లల్లో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఇండ్లన్నీ పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ శుక్రవారం స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ బాలాజీ నాయక్తో కలిసి అక్కడకి వెళ్లి పరిస్థితులను తెలుసుకున్నారు. నిరాశ్రయులైన 9 కుటుంబాలకు మానవతాదృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణ సాయంగా రూ.2 లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రభుత్వం ద్వారా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకురాలు గోదావరి అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

బొల్లారం, వార్త మిర్రర్ నవంబర్ 18 : బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకురాలు గోదావరి అంజిరెడ్డి జన్మదిన వేడుకలు ప్రముఖ సంఘ సేవకుడు మానవతావాది సామాజికవేత్త బిజెపి నాయకుడు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు సాయిబాబా ఆలయంలో గోదావరి అంజిరెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయంలో కుర్చీలు అందజేశారు మున్సిపల్ సఫాయి మహిళా కార్మికులకు అంగన్వాడీ కార్యకర్తలకు ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకే ఐక్యత ఫౌండేషన్ కృషి

### నేటి బాలలే రేపటీ పౌరులు.. ఆరోగ్య పరిరక్షణకే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీలో అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అన్నారు మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తాండ గ్రామపంచాయతీలో ని పాఠ శాలల్లో వాటర్ పిల్టర్ ను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి సమాకూర్చిన వాటర్ ఫీ ల్టర్ పాఠశాలల్లో బిగించారు దింతో విద్యార్థులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. రమేష్ నాయక్. కొండల్. జగన్. ఆప్కార్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు బహుమతులను అందజేషిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య మున్సిపల్ చైర్మన్ లక్ష్మిరవిందర్

వార్త మిర్రర్ జడ్చర్ల : 55 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్బంగా బాదేపల్లి శాఖ గ్రంధాలయం వారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు, అందులో భాగంగా శుక్రవారం బహుమతులను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య , మున్సిపల్ చైర్మన్ లక్ష్మిరవిందర్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సారిక రాంమోహన్, కౌన్సిలర్స్ పుష్పాలత నర్సిములు, రమేష్, జిల్లా గ్రంధాలయా డైరక్టర్ మసియాద్దీన్, PACS డైరెక్టర్ గుండప జీవన్, రిటెడ్ టీచర్ వేణుగోపాల్, లైబ్రరీయన్ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు



## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల ASR గార్డెన్స్ లో దొండ్లపల్లి కట్టమీది యాదగిరి గౌడ్ మనుమరాలు డోలారోహణ నామకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మరియు, TRS పార్టీ ప్రజాప్రతినిధులు, TRS నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖానాపూర్ గ్రామ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిక

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంద్ర రమేష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బంద్ర రమేష్,గుండేటి కృష్ణయ్య,కుమ్మరి మల్లేష్,వడ్ల చందు, గుండేటి రమేష్,బాంద్ర రవి,దపర్తి పల్లి యాదయ్య,కుమ్మరి మల్లేష్,మొటం మల్లేష్, వెంకటయ్య, సోమయ్య,రామలింగం,బాంద్ర రాములు,సకలి కృష్ణయ్య,బొక్క శేఖర్ తదితరులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ముస్తఫా లడ్డు, వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శేఖర్, వెంకటయ్య, నారాయణ, జంగయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



వార్త మిర్రర్ జడ్చర్ల : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బాదేపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా బాదేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రములో అమ్మి గిట్టుబాటు ధర క్వింటాలుకు రూ,2060 రూపాయలు పొందగలరని ప్రైవేటులో అమ్మి రైతులు నష్టపోకూడదని తెలియజేశారు.బాదేపల్లి మార్కెట్ సెంటర్ ని ఈ సంవత్సరం పీఏసీఎస్ బాదేపల్లికి కొత్తగా కేటాయించారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్, జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, బాదేపల్లి మాజీ మార్కెట్ చేర్మెన్ కాట్రపల్లి లక్ష్మయ్య, మున్సిపల్ చేర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చేర్పర్సన్ సారిక రామ్మోహన్, మహబూబ్ నగర్ ఆర్యవైశ్యఅధ్యక్షులు పాలాది రామ్మోహన్, పీఏసీఎస్ డైరెక్టర్ జీవన్ గుండప్ప, మానిటరింగ్ డైరెక్టర్స్ లక్ష్మీనర్సింహ్మా రావు, అబ్దుల్ అలీమ్ కౌన్సిలర్లు సుంకసారి రమేష్ ,కోనేటి పుష్పలత, టిఆర్ఎస్ నాయకులు కోల్ల రఘుమా రెడ్డి , పీఏసీఎస్ సీఈవో యాదగిరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ ,రైతులు, తదితరులు పాల్గొన్నారు

## బండోన్ పల్లి గ్రామంలో దేవాలయాలకు సుమారు 15 లక్షల రూపాయలు ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### మన ప్రాంత అభివృధికోసం కలిసి నడుద్దాం అభివృధి సాధిద్దాం



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల ఫరిధిలోని బండోనిపల్లి పలుగుకింది తాండలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు మన ప్రాంత అభివృధికోసం మనం అందరం కలిసి నడుద్దాం అభివృధి సాధిద్దాం అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు వెల్దండ మండల ఫరిధిలోని బండోనిపలి పలుగుకింది తాండలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం గ్రామాలలో పర్యటించారు ఈసందర్బంగా గ్రామా సర్పంచ్ అంజయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు రాఘవేందర్ రెడ్డి ని పూల మాలలు శాలువతొ ఘనంగా సన్మానించారు గ్రామంలోని ఆలయలో రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలోని ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారి యొక్క యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు ఏర్పాటు చేసిన సమవేశంలో రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాఅభివృద్ధి కి అన్నివిధాలుగా సహకరిస్తానని అభివృద్ధి పరుచుకుందామని అన్నారు బండోనిపలి గ్రామంలోని హనుమాన్ ఆలయనికి 2లక్షలు చెన్నకేశవ ఆలయనికి 2లక్షలు పోచమ్మ గుడికి 50,000 ఈదామ్మ గుడికి 50,000/- వాటర్ ప్లాంట్ పాఠాశాలకు క్రీడా సామాగ్రి యువకులకు క్రికెట్ కిట్టు పలుగు కింది తాండలొ హనుమాన్ గుడికి.2 లక్షల రూపాయలు అంగన్వాడీ కేంద్రనికి బెంచ్ లు క్రీడాకారులకు క్రీడా కిట్టు అందిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండు నాయక్ గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ శంకరయ్య శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి తిరుపతి నాయక్, రవి సరేందర్ ఐక్యత ఫౌ%శీ%డేషన్ సభ్యులు రమేష్ నాయక్ తిరుపతి చంద్రశేఖర్.కొండల్.రాహుల్ నాయక్.భాస్కర్.మహేష్ నాయక్. తొ పాటు తదితరులు ఉన్నారు


## ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ 15 లక్షలు డ్రా చేసిన గ్రామ సర్పంచ్

### ఉప సర్పంచ్‌ను పక్కకు పెట్టేసిన గ్రామ సర్పంచ్

### నన్ను ఎవరు ఏమి చేయలేరు అనే ధీమాతో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ లోకసాని తిరుపతయ్య








నేరేడు గోమ్ము నవంబర్ 18 వార్త మిర్రర్ : నేరేడు గోమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసి 15 లక్షలు డ్రా చేసిన ఘటన. వివరాల్లోకెళ్తే దేవరకొండ నియోజకవర్గం నేరడు కొమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ లోకసాని తిరుపతయ్య అదే గ్రామపంచాయతీ చెందిన స్థానిక ఉపసర్పంచ్ బాణావత్ బుల్లి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి 15 లక్షల రూపాయలు డ్రా చేశారు. కొత్తపల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో అధికార పార్టీ అయినా ఇరువురు సర్పంచ్ ఉప సర్పంచ్ ఆది నుండి విభేదాలు నెలకొన్నాయి. గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్ దే పనిచేయని ఉప సర్పంచ్ బాణావత్ బుల్లి వాపోతున్నారు. గత కాలంలో స్మశాన వాటిక పల్లె ప్రకృతి వనం పలు అభివృద్ధి కార్యక్రమాలలో తన చేతివాటం చూపిస్తున్నాడని వారు తెలిపారు. ఆది నుండే పలు ప్రోటోకాల్ కార్యక్రమాలలో ఉపసర్పంచ్ అయినా బాణావత్ బుల్లి ని పాల్గొనకుండా దూరం చేస్తున్నారని ఆమె వ్యక్తం చేశారు. ఇలా చాలాసార్లు చాలా విషయాలను చూసిన ఉపసర్పంచ్ ఇంత పెద్ద మొత్తంలో ఫోర్జరీ చేయడానికి తమ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆలోచనతో ముందుకెళ్ళింది. తన సంతకాన్ని ఫోర్జరీ చేసి గ్రామ పం చాయతీ నిధులు రూ.15 లక్షలను సర్పంచ్ డ్రా చేశారని గ్రామ ఉప సర్పంచ్ బాణావత్ బుల్లి నల్లగొం డలో డీపీఓకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లా డుతూ గతంలో కూడా ఉప సర్పంచ్నైనా తన చేత చెక్కులపై సంతకాలు పెట్టించుకోకుండా 8లక్షల రూపాయలను సర్పంచ్ డ్రా చేసినట్లు ఆరోపిం చారు. తన సంతకం ఫోర్జరీ చేసి నిధులు డ్రా చేసిన సర్పంచ్ప చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విష యమై సర్పంచ్ లోకసాని తిరుపతయ్యను వివరణ కోరగా ఉప సర్పంచ్ సంతకం పెట్టిన తర్వాతే డబ్బులు డ్రా చేశామని తెలిపారు. కావాలనే నాపై నిందలు మోపుతున్నారని, ఉప సర్పంచ్ ఆరోప ణలు అవాస్తమని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ లోకసాని తిరుపతయ్య పై గత నాలుగేళ్లలో చాలా ఫిర్యాదులు వచ్చాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు...



## రంగారెడ్డి నగర్ డివిజన్ లో 'కేఫ్ క్లబ్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే

రంగారెడ్డి నగర్, వార్త మిర్రర్ నవంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని ఐడిపిఎల్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'కేఫ్ క్లబ్'ను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కె.ఎస్.జి యువసేన సభ్యుడు అవినాష్ తండ్రి నరసింహరెడ్డినీ పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్

కానుకుంట, వార్త మిర్రర్ నవంబర్ 18 : కానుకుంట గ్రామంలోని కె.ఎస్.జి యువసేన సభ్యుడు అవినాష్ తండ్రి నరసింహ రెడ్డి కి ఆక్సిడెంట్ అవ్వడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్, తదితరులు.



## బ్రాహ్మణ సమ్మేళన కార్యక్రమ ఏర్పాటు పరిశీలిస్తున్న సతీష్ అరోరా

కెపిహెచ్బి, వార్త మిర్రర్ నవంబర్ 18 : శనివారం కెపిహెచ్బి కాలనీ 7వ పేస్ నందు జరగబోయే కార్తీక వన సమారాధన బ్రాహ్మణ సమ్మేళన కార్యక్రమ ఏర్పాటు పరిశీలిస్తున్న కూకట్పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, ప్రతాప్, రాజేష్ రాయ్, ఆరోగ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038